జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | బుధవారం 4 మార్చి 2026 | సంపుటి : 01 | సంచిక : 41 | పేజీలు : 12 వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528



## మౌనమే భారత ప్రతిష్ఠను తగ్గిస్తోంది

- ఖమేనీ మృతిపై మోదీ మాట్లాడాలి
- పశ్చిమాసియా ఉద్రిక్తతలపై ఆందోళన వ్యక్తం చేసిన రాహుల్
- ఖమేనీ హత్యపై ప్రధాని మోదీ మౌనం వీడాలని వ్యాఖ్య

# సరిహద్దు గ్రామాల్లో అలర్ట్ వ్యవస్థ



చంద్రబాబు, పవన్ భేటీ

తాజా రాజకీయ పరిణామాలపైనా చర్చ

గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై మంతనాలు

జల్ జీవన్ మిషన్, మ్యాజిక్ డ్రైన్ల నిర్మాణం, రోడ్ల నిర్మాణంపై సమాలోచనలు

గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చలు

తాజా రాజకీయ పరిణామాలపై కూడా వారిరువురు చర్చించినట్లు సమాచారం

**అమరావతి**

సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్? భేటీ అయ్యారు. ఈ క్రమంలో వారు గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చలు జరిపారు. ప్రతిష్టాత్మకమైన జల్ జీవన్ మిషన్ పథకాన్ని గత ప్రభుత్వం పక్కనబెట్టగా కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రత్యేక దృష్టిసారించింది. గ్రామీణ ప్రాంతాల్లో రోజుకు 55 లీటర్ల తలసరి నీటి వినియోగమే లక్ష్యంగా పథకానికి రూపకల్పన చేశారు. పథకం 100 శాతం అమలు చేసేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది.

**రాజకీయ పరిణామాల చర్చ:** ఇందుకోసం ఈ ఆర్థిక సంవత్సరంలో 4 వేల కోట్ల నిధులు కేటాయించింది. రాష్ట్ర వ్యాప్తంగా మ్యాజిక్ డ్రైన్లు, రోడ్ల నిర్మాణం - నిర్వహణపైనా సీఎంతో డిప్యూటీ సీఎం చర్చలు జరిపారు. ఉదయాన్నే హనుమాన్ కార్యక్రమంలో పాల్గొన్న పవన్ అక్కడి నుంచి నేరుగా సీఎం నివాసానికి వెళ్లారు. గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చలు జరిపారు. తాజా రాజకీయ పరిణామాలపై కూడా వారిరువురు చర్చించినట్లు సమాచారం.

సీఎంను కలవడానికి ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మంగళగిరి ఏపీఎస్పీ బెటాలియన్ ప్రాంగణంలో నిర్వహించిన ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రదర్శన తిలకించిన అనంతరం ఆయన వన్యప్రాణులను కాపాడేందుకు రూపొందించిన 'హనుమాన్ ఫౌండేషన్ ' ప్రాజెక్టు ప్రారంభించారు. ఇందులో భాగంగా అటవీశాఖకు వాహనాలు, అంబులెన్సులు అందించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ రాష్ట్ర అటవీశాఖ చరిత్రలో ఇదో కీలక అడుగు అని అన్నారు. పర్యావరణ, జంతు ప్రేమికులకు శుభాకాంక్షలు తెలిపారు.

**సరిహద్దు గ్రామాల్లో అలర్ట్ వ్యవస్థ:**

వన్యప్రాణులు, మనుషుల మధ్య సంఘర్షణ తగ్గించేందుకే ఈ ప్రాజెక్టు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. వన్యప్రాణుల నుంచి మనుషులను రక్షించేందుకు చర్యలు చేపడతామని, ఏనుగుల వల్ల పంటలకు నష్టం జరగకుండా చూస్తామన్నారు. చిత్తూరు జిల్లా, ఏజెన్సీ ప్రాంతాల్లో ఏనుగుల సమస్య పరిష్కరించామన్నారు. అటవీ సరిహద్దు గ్రామాల్లో అలర్ట్ వ్యవస్థ ఏర్పాటు చేశామన్న పవన్ వాటికి అండగా ఉన్న స్వచ్ఛంద సంస్థలకు అభినందనలు తెలిపారు.



## ఇరాన్ సంక్షోభం

- భారత్ వద్ద ఉన్న చమురు నిల్వలు ఎంత?
- క్రూడ్ ఆయిల్ నిల్వలకు సంబంధించి భారత్ సేఫ్ జోన్ లో ఉన్నట్టే!
- దేశంలో ప్రస్తుతం 25 రోజులకు సరిపడా ఇంధన నిల్వలు
- ఆఫ్రికా, రష్యా, అమెరికా నుంచి పెరిగిన చమురు దిగుమతులు
- ఇరాన్ యుద్ధం నేపథ్యంలో పెట్రో ఉత్పత్తుల ఎగుమతులపై ఆంక్షలు

## ఇరాన్ తాజాగా చర్చలకు ప్రయత్నించింది

- ఇప్పటికే చాలా ఆలస్యమైందని చెప్పాను: ట్రంప్
- ట్రూత్ సోషల్ లో ట్రంప్ పోస్ట్
- ఇరాన్ వాయుసేన, నావికాదళం, రక్షణ వ్యవస్థలు ధ్వంసమైనట్లు వెల్లడి
- ఆ దేశ నాయకత్వం కూడా తుడిచిపెట్టుకుపోయిందన్న అమెరికా అధ్యక్షుడు



# వన్యప్రాణులను కాపాడేందుకు హనుమాన్

- రాష్ట్ర అటవీశాఖ చరిత్రలో కీలక అడుగు
- వన్యప్రాణులు, మనుషుల మధ్య సంఘర్షణ తగ్గించేందుకే ఈ ప్రాజెక్టు అని తెలిపిన పవన్ కల్యాణ్
- ఏనుగుల వల్ల పంటలకు నష్టం జరగకుండా చర్యలు, అటవీ సరిహద్దు గ్రామాల్లో అలర్ట్ వ్యవస్థలు
- వన్యప్రాణులు, మనుషుల మధ్య సంఘర్షణ తగ్గించేందుకే ఈ ప్రాజెక్టు
- వన్యప్రాణుల నుంచి మనుషులను రక్షించేందుకు చర్యలు



**మంగళగిరి**

మంగళగిరి ఏపీఎస్పీ బెటాలియన్ ప్రాంగణంలో నిర్వహించిన ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. అటవీశాఖ ఏర్పాటు చేసిన ప్రదర్శన తిలకించిన ఆయన వన్యప్రాణులను కాపాడేందుకు 'హనుమాన్ ఫౌండేషన్ ' ప్రాజెక్టు ప్రారంభించారు. ఇందులో భాగంగా అటవీశాఖకు వాహనాలు, అంబులెన్సులు అందించారు. ఈ సందర్భంగా పవన్? మాట్లాడుతూ రాష్ట్ర అటవీశాఖ చరిత్రలో ఇదో కీలక అడుగు అని అన్నారు. పర్యావరణ, జంతు ప్రేమికులకు శుభాకాంక్షలు తెలిపారు. వన్యప్రాణులు, మనుషుల మధ్య సంఘర్షణ తగ్గించేందుకే ఈ ప్రాజెక్టు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. వన్యప్రాణుల నుంచి మనుషులను రక్షించేందుకు చర్యలు చేపడతామని, ఏనుగుల వల్ల పంటలకు నష్టం జరగకుండా చూస్తామన్నారు. ఏజెన్సీ ప్రాంతాలు, చిత్తూరు జిల్లాలో ఏనుగుల సమస్య పరిష్కరించామన్నారు. అటవీ సరిహద్దు గ్రామాల్లో అలర్ట్ వ్యవస్థ ఏర్పాటు చేశామన్న పవన్? వాటికి అండగా ఉన్న స్వచ్ఛంద సంస్థలకు అభినందనలు తెలిపారు. 'వన్యప్రాణుల వల్ల పంటనష్టం, ప్రాణనష్టం జరగకుండా చూస్తాం. ఘటన జరిగిన

- మిగతా3లో

# అవయవ దానంలో రాష్ట్రానికి 6వ స్థానం

- గడిచిన 2 నెలల్లో 64 మందికి కొత్త జీవితం
- ప్రభుత్వాసుపత్రుల్లో అవయవ మార్పిడి శస్త్రచికిత్సలపై ఇటీవల వైద్యారోగ్యశాఖ, జీవన్ దాన్ ట్రస్ట్ అధికారులతో మంత్రి సత్యకుమార్ సమీక్ష
- లఅవయవ దానాల్లో 50 ఏళ్లలోపు వారే అత్యధికమని వెల్లడి



**అమరావతి**

అవయవ దానంలో దేశంలోనే ఏపీ 6వ స్థానంలో నిలిచింది. రాష్ట్రాల వారీగా 2025 అవయవదానం జాబితాను కేంద్ర ఆరోగ్యశాఖ ప్రకటించింది. ప్రభుత్వాసుపత్రుల్లో అవయవ మార్పిడి శస్త్రచికిత్సలపై ఇటీవల హైకోర్టు ఆదేశాల దృష్ట్యా వైద్యారోగ్యశాఖ, జీవన్ దాన్ ట్రస్ట్ అధికారులతో మంత్రి సత్యకుమార్ సమీక్ష నిర్వహించారు. అవయవ మార్పిడి శస్త్రచికిత్సలు చేసే ఆసుపత్రుల సంఖ్య మూడు నుంచి తొమ్మిదికి పెరిగిందన్నారు. ఈ జాబితాలో విశాఖ కేజీహెచ్, విమ్స్, గుంటూరు, కర్నూలు జీజీహెచ్?సలు, తిరుపతి స్విమ్స్, మంగళగిరి ఎయిమ్స్, తిరుపతి- పద్మావతి చిల్డ్రన్స్ హార్ట్ సెంటర్- పలాసలోని కిడ్నీ రీసెర్చ్ సెంటర్ అండ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, విజయవాడ జీజీహెచ్? ఉన్నాయని అధికారులు తెలిపారు. కాకినాడ, శ్రీకాకుళం, విజయనగరం, ఒంగోలు, అనంతపురం, కడప, తిరుపతి ఆసుపత్రుల్లో బ్రెయిన్ డెడ్ కేసుల నుంచి

- మిగతా3లో

## చర్చలు, దౌత్యానికే భారత్ మద్దతు

- 48 గంటల్లో 8 పశ్చిమాసియా దేశాధినేతలతో మాట్లాడిన మోదీ
- ఒమన్, కువైట్‌లో జరుగుతున్న దాడులపై ఆందోళన వ్యక్తం చేసిన మోదీ
- ఒమన్ సుల్తాన్, కువైట్ రాజుతో మాట్లాడిన మోదీ
- ఒమన్, కువైట్‌లో ఉన్న భారతీయుల భద్రత గురించి ఆరా తీసిన మోదీ



# ప్రమాద తీవ్రతకు కారణమదేనా..భరోసా ఏదీ



**కాకినాడ :** కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలోని బాణసంచా తయారీ కేంద్రంలో చోటుచేసు కున్న భారీ పేలుడు ఘటన యావత్ రాష్ట్రాన్నిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ఘోర ప్రమాదంలో సుమారు 20 మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం. విస్ఫోటనం సంభవించిన వెంటనే మంటలు ఉవ్వెత్తున ఎగిసిపడటమే కాకుండా, దాదాపు రెండు గంటల పాటు వరుసగా పేలుళ్లు సంభవించాయి. దీనివల్ల ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు కూడా ఘటనా స్థలానికి చేరుకోలేకపోయారు. చివరకు కొందరు స్థానికులు ధైర్యం చేసి అక్కడికి వెళ్లేసరికే చాలామంది అగ్నికీలలకు ఆహుతయ్యారు. చెల్లాచెదురుగా పడి ఉన్న శరీర భాగాలు అక్కడ నెలకొన్న భీతావహ పరిస్థితికి అద్దం పట్టాయి.ఈ ప్రమాద తీవ్రత పెరగడానికి ఆ ప్రాంత భౌగోళిక పరిస్థితులు కూడా ఒక కారణమని తెలుస్తోంది. బాణసంచా కేంద్రం వరి పొలాల మధ్య ఉండటం, వెళ్లేందుకు సరైన రహదారి లేకపోవడంతో ఫైరింజన్లు, అంబులెన్స్‌లు సకాలంలో చేరుకోలేకపోయాయి. బురదమయంగా ఉన్న పొలాల కారణంగా సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం కలిగింది. తీవ్రంగా గాయపడిన వారిని అతికష్టం మీద కాకినాడ జీజీహెచ్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం అక్కడ చికిత్స పొందుతున్న వారిలో వేట్లపాలెంకు చెందిన కప్పా వెంకట లక్ష్మి, పెద్దాపురం వాసి మోర్తా శ్రీనుతో పాటు సామర్లకోటకు చెందిన కె. శ్రీను, చిటికెల లక్ష్మి ఉన్నారు. ఈ విపత్కర సమయంలో బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని ప్రభుత్వం ప్రకటించింది.వేట్లపాలెం బాణసంచా కేంద్రంలో జరిగిన ఘోర ప్రమాదంపై కాకినాడ ఆర్‌డీవో మల్లిబాబు స్పందించారు. ఈ తయారీ కేంద్రానికి సంబంధించి అన్ని అనుమతులు ఉన్నాయని, ఈ ఏడాది మార్చి 31వ తేదీ వరకు లైసెన్స్ గడువు ఉందని వివరించారు. అయితే, ప్రమాదం జరిగిన వెంటనే ఘటనకు బాధ్యుడైన యజమాని అక్కడి నుండి పరారయ్యాడని, ప్రస్తుతం అతని కోసం గాలింపు చర్యలు చేపడుతున్నామని అధికారులు తెలిపారు. ప్రాథమిక విచారణ ప్రకారం, వరి పొలాల మధ్య ఆరు షెడ్లలో ఈ బాణసంచా తయారీ సాగుతున్నట్లు అధికారులు గుర్తించారు.ఈ పెను ప్రమాదం జరిగిన సమయంలో కొందరు కార్మికులు భోజనం నిమిత్తం షెడ్ల నుండి బయటకు వెళ్లడం వారి ప్రాణాలను కాపాడింది. లేనిపక్షంలో మరణాల సంఖ్య మరింత ఎక్కువగా ఉండేదని స్థానికులు చెబుతున్నారు. విస్ఫోటనం జరిగిన ధాటికి వేట్లపాలెం గ్రామంలోని పలు ఇళ్ల కిటికీల అద్దాలు పగిలిపోయాయి. ఈ ఘటన స్థానికులను తీవ్ర భయాందోళనలకు గురిచేసింది.ప్రస్తుతం కాకినాడ జీజీహెచ్ లో ఆరుగురు బాధితులు మృత్యువుతో పోరాడుతున్నారు. వీరిలో వేట్లపాలెంకు చెందిన కప్పా వెంకట లక్ష్మి, పెద్దాపురం నివాసి మోర్తా శ్రీను, సామర్లకోటకు చెందిన కె. శ్రీను మరియు చిటికెల లక్ష్మి ఉన్నారు. మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది.

**రాజకీయ కోణం తగదు..**

ప్రమాదం అనేది చెప్పి రాదు.. అలాగని నిర్లక్ష్యం చేయకూడదు. కానీ నిన్న వేట్లపాలెంలో జరిగిన ప్రమాదం దురదృష్టకరం. దానిని రాజకీయ కోణంలో ఎంత మాత్రం చూడకూడదు. అలా చూస్తే దాని కంటే మహా పాపం ఉండదు. ఘటన జరిగి దాదాపు 24 గంటలు అవుతోంది. ఇప్పటికే సీఎం చంద్రబాబు ఘటనా స్థలానికి వెళ్లారు. బాధితులను పరామర్శించారు. మృతుల కుటుంబాలకు నష్టపరిహారం అందించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించారు. అయితే ఏదైనా ఘటన జరిగినప్పుడు గంటల వ్యవధిలో పరామర్శిస్తేనే దానికి బాధ్యత అంటారు. అయితే ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి తీరుబాటుగా రేపు బాధితుల పరామర్శకు వెళ్తున్నారు. అయితే ఆయన పరామర్శలపై అనేక రకాల విమర్శలు ఉన్నాయి. బాధితులతో ఆయన కేవలం ఐదు నిమిషాలు మాత్రమే గడుపుతారు. కానీ దానికోసం చేసే హంగామా మాత్రం గంటల తరబడి సాగుతుంది. రోడ్లను దిగ్బంధించడం, వేలాది మందితో బలప్రదర్శనకు దిగడం పరిపాటైన విద్యగా మారింది.ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు బాధితులను నిశ్శబ్దంగా వెళ్లి సాయం చేయవచ్చు. కానీ భారీ ఎలివేషన్స్ నడుమ సాయం చేస్తుంటారు. విషాద ఘటనల సమయంలో బాధితుల పరామర్శకు వెళ్ళినప్పుడు పూల వర్షాలు, నినాదాలు, రప్పా రప్పా ఫ్లెక్సీల మధ్య యాత్రలు సాగిస్తుంటారు జగన్ మోహన్ రెడ్డి. పరామర్శించే క్రమంలో రాజకీయం చేయడం మాత్రం ఎంత మాత్రం తగదు. ఈ విషయంలో జగన్మోహన్ రెడ్డి పట్ల ఒక రకమైన విమర్శ ఉంది. నిన్ననే వేట్లపాలెం లో ఘటన జరిగింది. ఆ సమయంలో ఒక్క వైసీపీ నేత కూడా అటువైపు చూడలేదు. అయితే ఇప్పుడు అధినేతను తీసుకొని రేపు బయలుదేరు తున్నారు. ఘటన జరిగినప్పుడు అధికారులు నానా హైరానా పడుతుంటారు. దానికి మించి అన్నట్టు జగన్ పర్యటన సమయంలో ఉంటుంది. అయితే గతంలో జరిగిన ఘటనలను గుణపాఠాలుగా మార్చుకొని.. బాధితులకు ఆర్థిక సాయంతో పాటు భరోసా ఇచ్చే ప్రయత్నం చేయాలి. బలప్రదర్శనకు దిగితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఇష్టపడుతుందేమో కానీ.. సామాన్యులకు కాదన్న విషయాన్ని గుర్తించుకోవాలి.

# గ్రామపంచాయితీలకు ఎల్ఆర్ఎస్, బీపీఎస్ ఆదాయాలు



**విజయవాడ :** గ్రామ పంచాయితీల ఆర్థిక ఇబ్బందులను దూరం చేసేలా ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎల్ఆర్ఎస్ , బీపీఎస్ పథకాల ద్వారా వచ్చే ఆదాయంలో గ్రామ పంచాయితీలకు వాటా ఇవ్వాలని నిర్ణయించింది. గ్రామ పంచాయితీలకు 50 శాతం,, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలకు 30 శాతం, ఏపీ టౌన్ ప్లానింగ్ విభాగానికి 20 శాతం నిధులు చొప్పున కేటాయించాలని నిర్ణయించింది. ఈ కొత్త విధానంతో గ్రామ పంచాయితీలకు నిధుల కొరత తగ్గుతుందని అధికారులు చెప్తున్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గ్రామ పంచాయితీలకు మంచి రోజులు రానున్నాయి. లేఅవుట్ల క్రమబద్ధీకరణ పథకం బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్ ద్వారా వచ్చే ఆదాయాన్ని గ్రామ పంచాయితీలతో పంచుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. గ్రామ పంచాయితీలకు ఆర్థిక ప్రోత్సాహం అందించేందుకు గానూ ఈ నిర్ణయం తీసుకుంది. కొత్త విధానం కింద గ్రామ పంచాయతీలు తమ పరిధిలో ఎల్ఆర్ఎస్, బీపీఎస్ పథకాల కింద సమీకరించిన ఆదాయంలో సగం వాటాను పొందుతాయి. అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలకు 30 శాతం ఆదాయాన్ని కేటాయిస్తారు. మిగిలిన 20 శాతం రాష్ట్ర పట్టణ ప్రణాళిక విభాగానికి వెళ్తుంది. చాలా వరకూ గ్రామ పంచాయితీలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో.. ఈ విధానం ప్రకారం వాటికి కావాల్సిన నిధులు అందజేయవచ్చని ప్రభుత్వం భావిస్తోంది.స్థానిక సంస్థల సాధికారత విషయంలో ఏపీ ప్రభుత్వం చిత్తశుద్ధిని ఈ నిర్ణయం తెలియజేస్తోందని ఏపీ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్ వెల్లడించారు. ఈ విధానం ప్రకారం క్రమబద్ధీకరణ పథకాల ద్వారా సమీకరించిన నిధులను తిరిగి అదే ప్రాంత అభివృద్ధి కోసం పెట్టుబడి పెట్టనున్నట్లు వివరించారు. గ్రామ పంచాయతీలకు సగం ఆదాయం కేటాయించడం ద్వారా, ప్రభుత్వం గ్రామీణ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం, ప్రాథమిక సౌకర్యాలను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుందని వివరించారు.అంతర్గత రహదారులు, డ్రైనేజీలు, వీధి దీపాల ఏర్పాటు, తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్య నిర్వహణ వంటి కనీస అవసరాలైన పనులకు కూడా నిధులు లేక పంచాయితీలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పరిస్థితి. అనేక గ్రామ పంచాయతీలు సాధారణ పారిశుద్ధ్య పనులను కూడా చేపట్టలేకపోతున్నాయి. ఎక్కువగా ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్లపై ఆధారపడతున్నాయి.ఈ నేపథ్యంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఒఖీా, ఃఖూ ఆదాయాలు స్థిరంగా వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో.. గ్రామ పంచాయతీలు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను చేపట్టేందుకు అవకాశం ఉంటుందని అధికారులు చెప్తున్నారు. సుదీర్ఘ చర్చల అనంతరం ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని ఉన్నతాధికారులు వెల్లడించారు. రెగ్యులరైజేషన్ పథకాల ద్వారా సేకరించిన నిధులను స్థానికంగానే ఖర్చు చేయనున్న నేపథ్యంలో ఎక్కువ మంది తమ ఆస్తుల రెగ్యులరైజేషన్ కోసం ముందుకు వచ్చే అవకాశం ఉందంటున్నారు. ఈ నిర్ణయం ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## త్వరలో లోకేష్ కు పట్టాభిషేకం ఊహాగానాలు

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ లో నారా లోకేష్ సీఎం అనే చర్చ అప్పుడప్పుడూ తెరపైకివస్తోంది. ఇటీవలి కాలంలో లోకేష్ కు పట్టాభిషేకం చేస్తారన్న సోషల్ మీడియాలో తరచూ టాపిక్ వైరల్ అవుతోంది. నిజానికి లోకేష్ డిప్యూటీ సీఎం అనే ప్రచారం కొంత కాలం సాగింది. టీడీపీ నేతలు కూడా వరుసగా ప్రకటనలు చేశారు. కానీ ఇలాంటి ప్రకటనలు చేస్తే ఊరుకునేది లేదని హైకమాండ్ హెచ్చరించడంతో అందరూ సైలెంటు అయిపోయారు. కానీ ఇప్పుడు సీఎం చర్చ వస్తోంది. టీడీపీలో చంద్రబాబు తర్వాత లోకేష్ దే నాయకత్వం. చంద్రబాబు ఇప్పటికిప్పుడు వైదొలిగే అవకాశాలు లేవు. ఎందుకంటే చంద్రబాబుకు దీర్ఘకాలిక లక్ష్యాలు ఉన్నాయి. గతంలో లోకేష్‌ను డిప్యూటీ సీఎం చేయాలని తెలుగుదేశం పార్టీ శ్రేణుల నుంచి పెద్ద ఎత్తున డిమాండ్ వినిపించింది. అప్పట్లో కొందరు నేతలు బహిరంగంగానే ప్రకటనలు చేసినప్పటికీ, పార్టీ అధిష్టానం జోక్యం చేసుకుని వారించడంతో ఆ చర్చ సద్దుమణిగింది. అయితే లోకేష్ సీఎం అనే చర్చ మళ్ళీ తెరపైకి రావడం వెనుక కేడర్‌లో ఉన్న ఉత్సాహమే ప్రధాన కారణం. యువగళం పాదయాత్ర ద్వారా తనను తాను నిరూపించుకున్న లోకేష్‌కు తగిన గుర్తింపు దక్కాలనేది అభిమానుల కోరిక. కానీ, పార్టీ క్రమశిక్షణ దృష్ట్యా ఇలాంటి కీలక అంశాలపై అధిష్టానం అత్యంత జాగ్రత్తగా వ్యవహరిస్తోంది.చంద్రబాబు నాయుడు రాజకీయ ప్రస్థానంలో ప్రస్తుతం అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశం అమరావతి నిర్మాణం. రాజధానిని ఒక కొలిక్కి తీసుకురావడమే తన జీవిత ఆశయమని ఆయన పలుమార్లు స్పష్టం చేశారు. ఈ భారీ ప్రాజెక్టు పూర్తి కావాలన్నా, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గాడిలో పడాలన్నా మరో పదేళ్ల సుదీర్ఘ కాలం పడుతుందనేది వాస్తవం. ఇటువంటి క్లిష్ట సమయంలో అనుభవజ్ఞుడైన చంద్రబాబు పగ్గాలు వదిలిపెడతారనేది కేవలం ఊహ మాత్రమే. అమరావతి స్వప్నం సాకారం కాకుండా ఆయన సీఎం పీఠం నుంచి తప్పుకునే అవకాశం లేదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.చంద్రబాబు కేంద్ర రాజకీయాల్లోకి వెళ్తారని, అక్కడ కీలక పదవి చేపట్టి రాష్ట్రంలో లోకేష్‌కు బాధ్యతలు అప్పగిస్తారనే ప్రచారం సోషల్ మీడియాలో జోరుగా సాగుతోంది. అయితే, చరిత్రను పరిశీలిస్తే చంద్రబాబు ఎప్పుడూ పదవుల కోసం పాకులాడలేదు. కింగ్ మేకర్‌గా తనకున్న లోక్ సభ ఎంపీల బలాన్ని ఎప్పుడూ రాష్ట్ర ప్రయోజనాల కోసమే ఉపయోగించారు తప్ప, తన సొంత పదవుల కోసం వాడలేదు. 1990లలోనే ప్రధాని పదవినే కాదనుకున్న ఆయనకు, ఇప్పుడు కేంద్ర మంత్రి పదవులపై ఆసక్తి ఉంటుందనుకోవడం పొరపాటే అవుతుందని టీడీపీ వర్గాలంటున్నాయి నిజానికి టీడీపీలో చంద్రబాబు తర్వాత వారసుడిగా లోకేష్ నాయకత్వంపై ఎవరికీ సందేహాలు లేవు. కానీ అది ఎప్పుడు జరగాలి? ఎలా జరగాలి? అనేదానికి కాలమే సమాధానం చెబుతుంది. ప్రస్తుతం జరుగుతున్న చర్చలన్నీ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న గాసిప్స్ మాత్రమే. ప్రస్తుత పరిస్థితుల్లో చంద్రబాబు పాలనపైనే రాష్ట్ర భవిష్యత్తు ఆధారపడి ఉంది కాబట్టి, లోకేష్ పట్టాభిషేకం అనే అంశం ప్రస్తుతానికి కార్యరూపం దాల్చడం అసాధ్యమని టీడీపీ వర్గాలు క్లారిటీ ఇస్తున్నాయి.

## వన్యప్రాణులను కాపాడేందుకు హనుమాన్

-మొదటిపేజీ తరువాయి

వెంటనే స్పందించి సహాయం చేసేలా చర్యలు చేపడతాం. బాధితులకు పరిహారం అందించడం హనుమాన్ ఫౌండేషన్ చూస్తుంది. హనుమాన్ ప్రాజెక్టు ద్వారా అటవీశాఖకు 100 వాహనాలు అందించాం. రాష్ట్రంలో 19 అత్యవసర సహాయ బృందాలు సిద్ధం చేశాం. 7చోట్ల అత్యవసర చికిత్స, పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశాం. వన్యప్రాణుల దాడుల బాధితులకు రూ.4 కోట్ల పరిహారం చెల్లించాం. మార్కెట్ విలువ ఆధారంగా పంటనష్ట పరిహారం ఇస్తున్నాం. కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులు తెచ్చి అడవి ఏనుగులను కట్టడి చేశాం. రాష్ట్రంలో వన్యప్రాణి సంరక్షణ బాధ్యతగా చేపట్టాం. హనుమాన్ ప్రాజెక్టులో స్వచ్ఛంద సంస్థలనూ భాగస్వాములు చేస్తాం.' -పవన్ కల్యాణ్?, ఉపముఖ్యమంత్రి

ఉపముఖ్యమంత్రి సూచనలతో ప్రాజెక్ట్

పవన్ కల్యాణ్ సూచనల మేరకు హనుమాన్ ఫౌండేషన్ ప్రాజెక్టు రూపొందించినట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. హనుమాన్ ప్రాజెక్టు కోసం ప్రత్యేకమైన యాప్ తయారుచేశామన్నారు. జంతు సంరక్షణ, పునరావాసం కోసం ప్రత్యేక వాహనాలు అందిస్తున్నామన్నారు. ఏనుగుల వల్ల పంటనష్టం జరిగితే ఇచ్చే పరిహారం భారీగా పెంచినట్లు అటవీశాఖ తెలిపింది. పంటనష్టం జరిగిన 24 గంటల్లో పరిహారం అందేలా చర్యలు చేపట్టినట్లు వివరించింది. పవన్ సూచన మేరకు గజ ప్రజ, సర్ప మిత్ర కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఏఐ సాయంతో వన్యప్రాణులను అడవుల్లోకి పంపించే చర్యలు తీసుకున్నామన్నారు. వన్యప్రాణులు, మనుషుల మధ్య పరస్పర సంఘర్షణ నివారణకే ప్రాజెక్టు రూపొందించినట్లు వివరించారు.

## అవయవ దానంలో రాష్ట్రానికి 6వ స్థానం

-మొదటిపేజీ తరువాయి

అవయవాల తొలగింపు, ఇతర ఆసుపత్రులకు తరలించేందుకు అవసరమైన అనుమతులు ఇచ్చామని జీవన ట్రస్ట్ కోఆర్డినేటర్ రాంబాబు మంత్రికి వివరించారు.

64 మంది జీవితాల్లో వెలుగులు

ఈ ఏడాది 2 నెలల్లో 18 మంది బ్రెయిన్ డెడ్ వ్యక్తుల నుంచి అవయవాలు స్వీకరించి 64 మంది జీవితాల్లో వెలుగులు నింపారని మంత్రి తెలిపారు. ఇంతవరకు విశాఖలోని కేజీహెచ్, విమ్స్, గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి, కర్నూలు ప్రభుత్వాసుపత్రి ద్వారా ఇప్పటి వరకు బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తులు నుంచి 8 కిడ్నీలు, ఒక లివర్ మార్పిడి చేయగా రక్తసంబంధికుల నుంచి 87 కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలు చేసినట్లు అధికారులు తెలిపారు.

బాధితులకు భరోసా: తాజాగా విజయవాడ శివారులోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి నుంచి గుండెను స్వీకరించి గుండె మార్పిడి విజయవంతంగా పూర్తి చేశారు. ఈ ఏడాది మరింతగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించి బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తుల నుంచి అవయవాలు స్వీకరించి అవయవాలు కోసం ఎదురుచూస్తున్న బాధితులకు భరోసా కల్పించేందుకు కృషి చెయ్యాలని జీవన్ దాన్ సమన్వయకర్తలకు, స్వచ్ఛంద సేవా సంస్థలకు మంత్రి సూచించారు. 1200 మంది బాధితులకు రాష్ట్ర జీవన్ దాన్ నూతన జీవితాలను ప్రసాదించిందని బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తుల నుంచి అవయవాలను స్వీకరించి బాధితులకు అండగా నిలుస్తూ వారి జీవితాలకు కొత్త వెలుగులు నింపిందన్నారు. గత ఏడాది కాలంలోనే 301 మంది బాధితులకు నూతన జీవితాలను ప్రసాదించి సరికొత్త చరిత్రను రాష్ట్ర జీవన్ దాన్ సృష్టించింది అని పేర్కొన్నారు.

రాష్ట్రంలో 20-50 ఏళ్ల వయసు మధ్యలో ఎక్కువ మంది అవయవాలు విఫలమై బాధపడుతున్నట్లు రాష్ట్ర జీవన్‌దాన్ ట్రస్ట్ ద్వారా తెలిసిందన్నారు. ట్రస్టులో ఇప్పటి వరకు 5347 మంది పలు అవయవాల కోసం రిజిస్ట్రేషన్ చేసుకోగా వారిలో అధికంగా యువకులే ఉండటం గమనార్హం. ఉత్పాదక వయసులోనే అవయవ వైఫల్యంతో చిక్కిశల్యమవుతుండటంతో వారి వ్యక్తిగత జీవితంలోనే గాక సామాజికంగానూ తీవ్ర నష్టం కలుగుతుందని పేర్కొన్నారు.

ఆర్థిక సాయం: రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిలో 0-09 ఏళ్లలోపు పిల్లలు 38 మంది ఉన్నారని మంత్రి సత్యకుమార్ తెలిపారు. బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తుల నుంచి అవయవాలను స్వీకరించే విధంగా వాళ్లకి గౌరవం కల్పించేడానికి జారీ చేసిన జీవో 95 ద్వారా అవయవ దానం చేసిన వ్యక్తికి ప్రభుత్వ లాంఛనాలతో దహన సంస్కరణలు జరుగుతున్నాయి. అలాగే 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందించటం జరుగుతుందని మంత్రి సత్యకుమార్ తెలిపారు. ఆర్థిక సాయం లక్ష రూపాయల వరకు పెంచే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉందని మంత్రి సత్యకుమార్ అన్నారు.

## కలకలం రేపుతున్న డీప్ ఫేక్ వీడియోలు

**తిరుమల :** సోషల్ మీడియా వేదికగా తనపై అసత్య ప్రచారాలు చేస్తున్నారంటూ తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఛైర్మన్ బి.ఆర్. నాయుడు తీవ్రంగా స్పందించారు. కొందరు వ్యక్తులు నకిలీ డీప్‌ఫేక్ వీడియోలను సృష్టించి, తన వ్యక్తిగత ప్రతిష్టను భంగపరచడమే కాకుండా, పవిత్రమైన టీటీడీ సంస్థ గౌరవాన్ని దిగజార్చేందుకు కుట్ర పన్నారని బీఆర్ నాయుడు ఆరోపించారు. ఈ మేరకు అప్రతిష్ట పాలు చేసేలా సాగుతున్న ఈ ప్రచారాన్ని అరికట్టాలని కోరుతూ ఆయన సైబర్ క్రైమ్ పోలీసులకు అధికారికంగా ఫిర్యాదు చేశారు.ఆధునిక ంఎ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) సాంకేతికతను దుర్వినియోగం చేస్తూ తన రూపాన్ని అనుకరించేలా కృత్రిమ వీడియోలను తయారు చేశారని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు మండిపడ్డారు. ఈ వీడియోల్లోని కంటెంట్ అంతా పూర్తిగా అసత్యమని, కావాలనే వక్రీకరించి ప్రచారం చేస్తున్నారని స్పష్టం చేశారు. టీటీడీ ప్రతిష్టను దెబ్బతీసేందుకు పక్కా పథకం ప్రకారం ఈ కుట్ర సాగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.నకిలీ డీప్ ఫేక్ వీడియోలతో కొందరు సోషల్ మీడియాలో నాపై దుష్ప్రచారం చేస్తున్నారు.వ్యక్తిగతంగా నన్ను అప్రతిష్ట పాలు చేసేందుకు, తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్టను దిగజార్చేందుకు కుట్రలు చేస్తున్నారు.

ంఎ సాంకేతికతను వాడుకుని నా రూపం అనుకరించే విధంగా వీడియోలు తయారు చేసి ప్రచారం?ఈ దుష్ప్రచారం వెనుక రాజకీయ దురుద్దేశాలు ఉన్నాయని బి.ఆర్. నాయుడు ఆరోపించారు. ప్రధానంగా వైసీపీకి చెందిన కొందరు వ్యక్తులు తనపై ఈ తప్పుడు ప్రచారాన్ని వ్యాప్తి చేస్తున్నారని, దీనిపై చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. తన వ్యక్తిత్వాన్ని హననం చేస్తూ, భక్తుల మనోభావాలతో ముడిపడి ఉన్న టీటీడీ ప్రతిష్టను దెబ్బతీస్తున్న ఇటువంటి వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. సైబర్ క్రైమ్ విభాగం తన ఫిర్యాదుపై స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బీఆర్ నాయుడు కోరారు.డీప్ ఫేక్ కంటెంట్‌తో ప్రముఖుల జీవితాలతో ఆటాడుకునే ప్రయత్నం చేస్తున్నాయి అసాంఘిక శక్తులు. దారి తప్పిన వారి చేతుల్లోఉన్న రాజకీయ పార్టీలు ఇలాంటివి బరి తెగింపుతో చేస్తూనే ఉన్నాయి. ఇలాంటి వీడియోలు సోషల్ మీడియాలో వదిలేసి..విపరీతంగా ప్రచారం చేస్తున్నారు. కానీ వాటికి బాధ్యత తీసుకోవడంలేదు. మాకు సంబంధం లేదని.. అవి సోషల్ మీడియాలో వచ్చాయి కాబట్టే తాము ప్రచారం చేస్తున్నామని చెబుతూంటారు. అంటే.. వారే క్రియేట్ చేసి.. వారే తమ హ్యాండిల్స్ లో ప్రచారం చేసి.. కానీ అవి సోషల్ మీడియాలో వచ్చినట్లే చెబుతూంటారు కానీ.. అవి నిజమైనవే అని చెప్పరు. అలా చెబితే అది ఫేక్ అని తేలితే వారిపైనే కేసులు పడతాయి కాబట్టి.వైసీపీ ప్రధాన వ్యూహం మొదటి నుంచి ఒకటే. ఎదుటి వారిపై బురద చల్లేయడం. వారు తుడుచుకుంటూంటే.. ఆనందించడం. ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు పంపడం. ఇప్పుడు లడ్డూ కల్తీ కేసులో టీటీడీని అన్ని విధాలుగా టార్గెట్ చేస్తున్నారు. ఇప్పుడు టీటీడీ చైర్మన్ ను టార్గెట్ చేశారు. ఆ వీడియో ఫేక్ కాకపోతే నిజం అయితే వైసీపీ దీన్ని అసలైనదేనని ప్రకటించి ముందు ఉండి పోరాడాలి. సోషల్ మీడియా వెనుక దాక్కకోకూడదు. అది ఫేక్ అయితే వైసీపీనే బాధ్యత తీసుకుని కేసులను ఎదుర్కోవాలి.ఈ వీడియోతో మాకు సంబంధం లేదని.. సోషల్ మీడియాలో తిరుగుతోంది కాబట్టి తాము ప్రచారం చేస్తున్నామని .. రచ్చ చేస్తే మాత్రం వైసీపీ కుట్ర బుద్ధి బయటపడినట్లే. పోలీసులు ఈ డీప్ ఫేక్ వీడియో ఎక్కడ క్రియేట్ అయిందో తెలుసుకుని వారి విషయం తేల్చాలి. ఇలాంటివి నిర్లక్ష్యం చేస్తే.. రేపు మరొకరి మీద చేస్తారు. అలాంటి వీడియోలకు హద్దే లేకుండా పోతుంది. వ్యవస్థలో ఉన్న లోపాలను అడ్డం పెట్టుకుని ఇతరుల వ్యక్తిత్వంపై దాడులు చేసి.. నీతి లేని తమ నేతలతో సమానం చేయాలనుకుంటారు.ఒక వేళ ఆ వీడియో నిజం అయితే నైతిక కోణంలో టీటీడీ చైర్మన్ ను ప్రశ్నించడానికి సర్వ హక్కులు ఉంటాయి. అందులో అంత అభ్యంతరకరమైనది ఏమీ లేకపోయినా.. టీటీడీ చైర్మన్ గా ఉన్న త స్థానంలో ఉన్న వ్యక్తి నైతిక విలువలు పాటించాల్సి ఉంటుందని ప్రశ్నించవచ్చు.

## బీఎస్పీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చిందనూరు నాగరాజ




**(ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి మార్చి 3) :** అనంతపురం జిల్లా బీఎస్పీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చిందనూరు నాగరాజును అధిష్టానం నియమించింది. ఈ సందర్భంగా అనంతపురం జిల్లా ప్రెస్ క్లబ్ లో జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చిందనూరు నాగరాజు మాట్లాడుతూ బీఎస్పీ పార్టీ జాతీయ అధ్యక్షురాలు బెహన్ కుమారి మాయావతి మరియు రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ నా మీద నమ్మకంతో నాకు ఈ అవకాశం కల్పించినందుకు పార్టీకి రుణపడి ఉంటానని హర్షం వ్యక్తం చేశారు. 2029 స్థానిక ఎన్నికలలో బీఎస్పీ పార్టీ తరపున అన్ని పంచాయితీల్లో సర్పంచ్ లను మండలాల్లో జడ్పిటీసిలను నియోజకవర్గ స్థాయిలో ఎంఎల్ఏ అభ్యర్థులను ఏర్పాటు చేసి అనంతపురం జిల్లాలో బీఎస్పీ పార్టీ జెండా ఎగురవేసి ఖాతా తెరుస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.

## అంగన్వాడిల అరెస్టులు దారుణం

అంగన్వాడీల అక్రమ అరెస్టులను ఖండిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో రాస్తారోకో



**గుంతకల్లు మార్చి 3 (ప్రజా జ్యోతి):** తమ సమస్యలను పరిష్కరించాలని చలో విజయవాడకు తరలి వెళ్లిన అంగన్వాడీలను పోలీసులు అరెస్టు చేయడం దారుణమని సిఐటియు గుంతకల్లు పట్టణ ప్రధాన కార్యదర్శి సాక నాగరాజు అన్నారు. విజయవా డలో అంగన్వాడి వర్కర్స్ పై పోలీసులు దాడులను, అక్రమ అరెస్టులను ఖండిస్తూ మంగళవారం గుంతకల్లు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో రోడ్డు దిగ్బంధం చేసి రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ ప్రధాన కార్యదర్శి సాకే నాగరాజు, అంగన్వాడీ రేష్మ, గంగ, మున్సిపాలిటీ నరస య్య మాట్లాడుతూ విజయవాడలో అక్రమంగా అరెస్టు అయిన అంగన్వాడి వర్కర్స్ ను వెంట నే విడుదల చేయాలని. మహిళలంటే రాష్ట్ర ప్రభుత్వా నికి ఎంతో గౌరవం మహిళల మీద కన్నెత్తి చూస్తే వారి మీద వెంటనే చర్యలు తీసుకుంటా మని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ లో లోకేష్ చాలా చక్కగా చెప్పారు కానీ ఇక్కడ మాత్రం అంగన్వాడి వర్కర్లను పోలీసు వారితో దాడులు చేపించి అక్రమంగా అరెస్టు చేయించి కనీసం వారు ఇప్పటివరకు ఏ స్టేషన్లో అప్పగించారో తెలియ లేదంటే ఎంత ఘోరంగా మహి ళలపై ప్రవర్తిస్తుంది ఈ ప్రభుత్వం. ఇప్పటి కైనా సీఎం వెంటనే స్పందించి వారిని విడుదల చేసి వారు ఏదైతే న్యాయమైన డిమాండ్లు మీరు ఇచ్చిన హామీలు కనీస వేతనాలు గ్రాడ్యుడి వెంటనే చెల్లించాలని తెలియజేస్తూ లేదంటే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాల ఆందోళన లకు కార్యకరణ ప్రకటిస్తామని, స్థానిక సంస్థ ఎన్నికల కూడా అంగన్వాడి వర్కర్ సత్తా చూపుతూ ప్రభుత్వాన్ని గద్దె దించుతామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ, మహిళా సంఘాలు సంపూర్ణ మద్దతు తెలియజేశా రు. ఈ కార్యక్రమంలో ఎస్ కే యం బాషా,తిమ్మప్ప, జగదీష్, రంగమ్మ, వెంకీ, చిన్న, సాయి శైలజ, పద్మ ,సుజాత, శాంతి తదితరులు పెద్ద ఎత్తున అంగన్వాడి వర్కర్స్ పాల్గొన్నారు.

## కంపమల్లలో అగ్ని ప్రమాదం.





**కోవెలకుంట్ల ప్రజా జ్యతి మార్చి = 3 :**బనగానపల్లె నియోజకవర్గ. కోవెల కుంట్ల మండల పరిది లోని కంపమల్ల గ్రామం లో మంగవారం అకతా యుల వలనో లేక ప్రయ ణికుల వలనో అగ్ని ప్రమాదం సంభవించింది ఈ ప్రమాదం తెలసిన వెంటనే కంపమల్ల సర్పం చ్ సూరా రవికుమార్. రెడ్డి బనగానపల్లె అగ్ని మాపక కేంద్రానికి పోనో చేశారు అలోపు తనే అ గ్ని మాపక దలమై తమ సొంత్త ట్రక్టర్ పంపూ ద్వారా మంటలను అదుపు చేశారు ఇలోపు పైర్ ఇంజన్ వచ్చి పూర్తిగ మంటలను అదుపు చేశారు గ్రామంలో ఎ నష్టము జరుగలేదు కాబట్టి గ్రామంలోని ప్రజలు ఉపి రి పీల్సకున్నారు ఇ వేశవి కాలంలో గ్రామాల్లో అగ్ని విశయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు ఎప్పుడన్నా చిన్నా మంటలు ఉనంప్పుడే అగ్నిమాపక కేంద్రానికి పోను ద్వారా తెలూపాలని అగ్ని మాపక దలం సూచించారు

## అంగన్వాడీ కార్యకర్తలు విడుదల



**బుట్టాయగూడెం మార్చి 03(ప్రజాజ్యోతి):** అంగన్వాడి సమస్యలను పరిష్కరించాలని విజ య వాడలో ధర్నా చౌక్ వద్ద ధర్నా చేస్తున్న అంగ న్వాడీ కార్యకర్తలను మం గళవారం తెల్లవారు జాము న విజయవాడలో అరెస్ట్ చేసి బుట్టాయిగూడెం పోలీస్ స్టేషన్ కు తరలించారు. దీనిపై ప్రజాసంఘాల నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. విజయ వాడలో అరెస్ట్ చేసిన ఉమ్మడి చిత్తూరు,విశాఖ జిల్లాలకు చెందిన అంగన్వాడీలను మంగళ వారం బుట్టాయిగూడెం పోలీస్ స్టేషన్ నుంచి విడుదల చేసినట్లు ప్రజా సంఘాల నాయకులు తెలిపారు.

# అంగన్వాడీల అక్రమ అరెస్టు కూటమి ప్రభుత్వ పాశవిక పాలనకు నిదర్శనం

-ఎన్నికల హామీలను అమలు చేయమంటే అరెస్టుల?
అంటున్న ప్రజా సంఘాలు-
-అరెస్టును ఖండించిన సిఐటియు,ఐ ఎఫ్ టియు నాయకులు



**బుట్టాయగూడెం మార్చి 03(ప్రజాజ్యోతి):** విజయవాడ ధర్నా చౌక్ దగ్గర సిఐటియు,ఎఐటియు సి ఐ ఎఫ్ టి యు సంఘాల ఆధ్వర్యంలో ధర్నా చేస్తున్న అంగన్వాడి కార్యకర్తలను, ఆయా లను అక్రమంగా అరెస్ట్ చేయడానికి ఖండిస్తూ వారిని వెంటనే విడుదల చేయాలని మంగళవారం బుట్టాయిగూడెంలో సిఐటియు, ఐఎఫ్టియు సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్య క్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్య క్షురాలు మొడియం నాగమణి, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షు లు కె.వి.రమణలు మాట్లాడుతూ ఎన్నికల ముందు మేము అధికారంలోకి వస్తే అంగన్వాడి వేతనాలు పెంచుతామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిందని అన్నారు. అధికారంలోకి వచ్చి 22 నెలలు అవుతున్నా ఇంతవరకు ఇచ్చిన హామీని అమలు చేయనందుకు నిరసనగా విజయవాడ ధర్నా చౌక్ లో సిఐటియు,ఏఐటియుసి, ఐ ఎఫ్ టి యు సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహిస్తుంటే మంగళవారం తెల్లవారుజా మున నాలుగు గంటలకు పోలీసులు విచక్షణారహితంగా దాడి చేసి అంగన్వాడీలను అరెస్టు చే సి రాష్ట్రంలో వివిధ మారు మూల ప్రాంతాలకు తరలించా రని విమర్శించారు. బుట్టాయి గూడెం పోలీస్ స్టేషన్ లో ఉ మ్మడి చిత్తూరు జిల్లా పల మనేరు ప్రాజెక్టు, విశాఖ జిల్లా అంగన్వాడిలను తీసుకొచ్చి బుట్టాయిగూడెం పోలీస్ స్టేషన్ లో నిర్బంధించడాన్ని ఖండిస్తు న్నామని అన్నారు. మహిళలని కూడా చూడకుండా సుదూర ప్రాంతాల నుండి తీసుకువచ్చి ఈ మారుమూల ప్రాంతంలో పెట్టడం సరైనది కాదని ఇది కూటమి ప్రభుత్వం పాశవిక పాలనకు నిదర్శనమని అన్నారు. గత ఏడు సంవత్సరాలుగా అంగన్వాడిల జీతాలు పెంచలేదని నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగా యని కానీ ఈరోజు అంగన్వాడి సెంటర్లలో గ్యాస్ కి నెలకి 100 నుండి 150 రూపాయలు మాత్రమే ఇస్తున్నారని, రెండు నెలల కొక బండ అయిపోతే ఆ ఖర్చులు వర్కర్ భరిం చవలసిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా గ్రాడ్యుటి,పిఎఫ్,ఈఎస్ఐ సమస్యల పరిష్కారంలో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం అ య్యిందని దుయ్యబట్టారు. సమస్యలు పరిష్కరించకుండా అంగ న్వాడిలను అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్యని అరెస్ట్ చేసిన వారినందరిని వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు. అంగన్వాడిలను ఉద్దేశించి కుల వివక్షత పోరాట కమిటీ నాయకులు అందుగల ఫ్రాన్సిస్, పిఓడబ్ల్యు డివిజన్ నాయకులు కె రామలక్ష్మి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు కొమరం మారమ్మ, బి ఆకాష,వి పార్వతి,తెల్లం ఉషా,ఎం తులసి,పి సుజాత,వి దుర్గాలక్ష్మి, వెట్టి కన్నమ్మ తదితరులు పాల్గొన్నారు

## జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా ఉచిత వైద్య శిబిరం

జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు సాధారణ పరీక్షలుతో పాటు గుండె, కంటి విభాగాల వైద్యులచే ఉచిత పరీక్షల నిర్వహణ






**(ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి మార్చి 03) :** అనంతపురం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని పోలీస్ ఆసు పత్రిలో జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా ఈరోజు మహిళల కోసం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో ఏఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ భాష, డిఎస్పీలు మహబూబ్ బాషా, శ్రీనివాసరావు, నీలకంఠేశ్వర్ రెడ్డి, పోలీస్ డాక్టర్ కౌసర్ బేగం, సిఐలు వెంకటేశ్వర్లు, వెంకటేష్ నాయక్, శ్రీకాంత్ యాదవ్, ఆర్ఐలు మధు, పవన్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు. శిబిరంలో మహిళా పోలీస్ సిబ్బంది, +మీాఖ లు, హోంగార్డులు, మహిళా ఆటో డ్రైవర్లు, డ్వాక్రా మహిళలు, తదితరులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. సాధారణ ఆరోగ్య పరీక్షలతో పాటు ఇ.సి.జి, 2 డి ఎకో, కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి వైద్య సలహాలు మరియు మందులు అందజేశారు. మహిళలు తమ ఆరోగ్యాన్ని క్రమం తప్పకుండా పరీక్షించుకోవాలని, ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకూడదని వైద్యులు సూచించారు.

## రెడ్డి గణపవరంలో వైభవంగా అమ్మవారి 101వ వార్షిక మహోత్సవాలు ప్రారంభం

-దర్శించుకున్న ప్రముఖ నాయకులు





**బుట్టాయగూడెం మార్చి 03(ప్రజాజ్యోతి):**మండలంలోని రెడ్డి గణపవరంలో కొలువై ఉన్న శ్రీ శ్రీ శ్రీ విశ్వేశ్వర అన్నపూర్ణ కనకదుర్గ అమ్మవారి 101వ వార్షిక మహోత్సవ వేడుకలు మంగళవారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. శతాబ్ది వేడుకలు పూర్తి చేసుకొని 101వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా ఆలయ కమిటి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు.

**ఉత్సవాలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు దంపతులు :** శ్రీశ్రీశ్రీ విశ్వేశ్వర అన్నపూర్ణ కనకదుర్గ అమ్మవారి వార్షిక మహోత్సవములకు పోలవరం మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు దంపతులు విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బాలరాజు మాట్లా డుతూ నియోజవర్గంలో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా అమ్మవారిని కోరినట్లు తెలిపారు.

**హాజరైన బిజేపి నాయకురాలు వంకా కాంచనమాల :** అమ్మ వారి వేడుకలకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఎస్టి మోర్చా కార్యదర్శి వంకా కాంచనమాల హాజరయ్యారు. ఆమె అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా కాంచనమాల మాట్లాడుతూ వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన ఈ క్షేత్రంలో అమ్మవారి వార్షికోత్సవంలో పాల్గొనడం తన అదృష్టమని పేర్కొన్నారు. గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రాజకీయ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటి సభ్యు లు,పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. భక్తుల రద్దీ దృష్ట్యా కమిటీ సభ్యులు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

## చెడుపై మంచికి జయం.. భారతీయ సంస్కృతికి సజీవ ప్రతిబింబం హోలీ..!



**ప్రజా జ్యోతి బనగానపల్లె ప్రతినది మార్చి = 3 :** Holi: భారతీయ సంస్కృతిలో పండుగలు కేవలం సంబరాలకు మాత్రమే పరిమితం కావు. అవి మన ఆత్మను, ఆచారాలను, ఆలోచనలను తీర్చిదిద్దే ఆధ్యాత్మిక పాఠాలుగా నిలుస్తాయి. అలాంటి మహోన్నత పండుగల్లో 'హోలీ' (ఎశీశ్రీఱ) ఒకటి. శిశిర ఋతువుకు వీడ్కోలు పలుకుతూ వసంతాన్ని ఆహ్వానించే ఈ రంగుల పండుగ, భారతీయ జీవన శైలిలో ఆనందం, ఐక్యత, భక్తి అనే విలువలను సమగ్రంగా ప్రతిబింబిస్తుంది. హోలీ పండుగకు ఆధారం ప్రహ్లాద-హిరణ్యకశిపుడు-హోలిక పురాణ గాథ. అహంకారానికి ప్రతీకగా నిలిచిన హిరణ్యకశిపుడి దురహంకారాన్ని, భక్తి శక్తి ఎలా జయించిందో ఈ కథ తెలియజేస్తుంది. హోలిక దహనం ద్వారా చెడుపై మంచికి జయమనే సందేశం తరతరాలకు అందుతోంది. ఈ గాథ భక్తి పరాక్రమాన్ని మాత్రమే కాకుండా, అధికార దుర్వినియోగం ఎంత శక్తివంతమైనదైనా సత్యం ముందు నిలబడలేదనే నైతిక బోధనను కూడా ఇస్తుంది. హోలీ అంటే రంగులు. కానీ ఆ రంగుల వెనుక ప్రకృతి సోయగం దాగి ఉంది. పసుపు పూలు, గులాబీలు, చెర్రీ పుష్పాలు, నీలి ఆకాశం ప్రకృతి ఇచ్చిన ఈ వర్ణాలను మనం పరస్పరం పంచుకోవడం అంటే ప్రకృతితో మన అనుబంధాన్ని పునరుద్ధాటించడం. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ సహజ వనరులతో తయారైన రంగులనే వినియోగించడం పర్యావరణ పరిరక్షణకు, ఆరోగ్య రక్షణకు దోహదం చేస్తోంది. హోలీకి కులం, మతం, ప్రాంతం అనే భేదాలు లేవు. ఉత్తర భారతదేశంలో ఘనంగా జరుపుకునే ఈ పండుగ ఇప్పుడు దేశవ్యాప్తంగా విస్తరించింది. ఇది వైవిధ్యంలోని ఏకత్వాన్ని ప్రతిబింబించే పండుగగా నిలుస్తోంది. నేటి కాలంలో సామాజిక మాధ్యమాల కారణంగా విభేదాలు పెరుగుతున్న సందర్భంలో, హోలీ మనకు ఒక గొప్ప పాఠాన్ని నేర్పుతుంది- రంగులు కలిసినప్పుడే అందం పెరుగుతుంది; మనుషులు కలిసినప్పుడే దేశం బలపడుతుంది. నగరీకరణ, వేగవంతమైన జీవనశైలి మధ్య మనిషి ఒంటరితనాన్ని అనుభవిస్తున్నాడు. అలాంటి పరిస్థితుల్లో హోలీ ఒక సామాజిక థెరపీలా పనిచేస్తుంది. "హ్యాపీ హోలీ" అంటూ పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకోవడం, చిన్న చిన్న విభేదాలను మరిచి క్షమాపణలు కోరుకోవడం-ఇవన్నీ మానసిక ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. అయితే రసాయన రంగుల అధిక వినియోగం, నీటి వృథా, అసభ్య ప్రవర్తన వంటి ప్రతికూల అంశాలు హోలీ అసలైన ఆత్మను దెబ్బతీస్తున్నాయి. అందుకే సహజ రంగులతో, సుస్థిర విధానాలతో హోలీని జరుపుకోవడం సమయానుకూలం. భారతదేశం వైవిధ్యానికి ప్రతీక. భాషలు, సంప్రదాయాలు, వేషాలు భిన్నమైనా మనం ఒకటే అన్న భావనను బలపరిచే పండుగ హోలీ. ఇది కేవలం రంగుల సంబరం కాదు-భక్తి, భ్రాతృత్వం, భవిష్యత్తుపై ఆశ అనే మూడు విలువల సమ్మేళనం. ఈ హోలీ మనకు కేవలం ఆనందాన్నే కాదు, ఆలోచననూ అందించాలి. చెడును దహనం చేసి మంచిని ఆహ్వానిద్దాం. సహజ రంగులతో ప్రకృతిని కాపాడుదాం. విభేదాలను మరిచి హృదయాలను కలుపుదాం. ఎందుకంటే హోలీ అంటే కేవలం రంగుల ఆట కాదు.. మనసుల కలయిక. హోలీ అంటే సంబరం మాత్రమే కాదు- సంస్కృతి సజీవత. రంగుల పండుగ మన దేశానికి రంగుల భవిష్యత్తును అందించాలి.

# ఇరాన్‌పై అమెరికా-- ఇజ్రాయెల్ దుర్మార్గపు దాడులను ఖండిస్తూ నిరసన

**గుంతకల్లు ప్రతినిధి మార్చి 3 (ప్రజా జ్యోతి):** ఇరాన్‌పై అమెరికా-- ఇజ్రాయెల్ దుర్మార్గపు దాడులను ఖండిస్తూ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి అధ్యక్షతన మంగళవారం అనంతపురం నగరంలో ఐఎఫ్టియు, సిపిఐ ఎంఎల్ లిబరేషన్, రాయలసీమ విద్యావంతుల వేదిక , ఎస్సీ ఎస్టీ జేఏసీ , పూలే యువజన సంఘం, కుల నిర్మూలన పోరాట సంఘం, ప్రజాస్వామ్య పరిరక్షణ సమితి,అరుణోదయ తదితర ప్రజా సంఘాల ఆధ్వ ర్యంలో అమెరికా ఇజ్రాయిల్ యుద్ధోన్మాదం నశించాలి, ఇరాన్ దేశం మీద చేసిన దాడిని వ్యతిరేకించండి నినాదాలు చేస్తూ టవర్ క్లాక్ దగ్గర ప్రజాసంఘాల నాయకు లు నిరసన తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి సురేష్ , ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి, రాయలసీమ విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి వెంకటేష్, పూలే యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి చంద్ర చర్ల హరి , అరుణోదయ నాయకులు చంద్రప్ప, ఐ ఎఫ్ టి యు నగర అధ్యక్షులు దావీద్ , అనంత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యద ర్శి రాహుల్, ప్రజాస్వామ్య పరిరక్షణ సమితి కార్యదర్శి టివి రెడ్డి తదితరులు మాట్లాడుతూ అమెరికన్ సామ్రాజ్యవాదం మరియు ఇజ్రాయెల్ దురాక్రమణ విధానాలు ప్రపంచ శాంతికి తీవ్రమైన ముప్పు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలస్తీనా ప్రజలపై కొనసాగుతున్న దాడులకు అమెరికా సామ్రా జ్యవాదం రాజకీయ, సైనిక మద్దతు ఇస్తోందని విమర్శిం చారు. తాజాగా ఇరాన్ దేశ అధ్యక్షుడు ఖమేనీ వారి కుటుంబ సభ్యులను వారి బంగ్లా మీద బాంబులు వేసి హత్యలు చేయడం ఈ దుర్మార్గపు అమానుష హత్యా కాండను తీవ్రంగా ఖండిస్తున్నా ము. ఆ దేశ నాయకత్వంపైన జరిగిన దాడులు అంతర్జాతీ య చట్టాలకు, ఐక్యరాజ్య సమితి ప్రమాణాలకు విరుద్ధం గా అమెరికా ఇజ్రాయిల్ దేశా లు వ్యవహరించడం జరుగు తున్నది. వియత్నాం నుండి ఆఫ్ఘనిస్తాన్ దేశాలలోని సర్వ భౌమత్వాన్ని దెబ్బతీస్తూ ఆ దేశాల అంతర్గత విషయాలలో కలగజేసు కుంటూ అమెరికా జోక్యాన్ని వ్యతిరేకిస్తూ ఆ దేశాలలోని ప్రజలు అమెరికా మిలటరి సైన్యాన్ని ప్రతిఘటిం చిన చరిత్రను గుర్తుచేస్తూ, సామ్రాజ్యవాద శక్తులు ఎంత బలంగా కనిపించినా ప్రజా శక్తి ముందు నిలవలేవని స్పష్టం చేశారు. యుద్ధాలు ప్రజల భద్రత కోసం కాకుండా, బహు ళజాతి కార్పొరేట్ సంస్థల లాభాల కోసం జరుగుతున్నా యని, సాధారణ ప్రజల ప్రాణా లు బలైపోతున్నాయని తెలిపా రు. ఆయుధ వ్యాపారుల ప్రయోజనాల కోసమే ఈ యుద్ధ రాజకీయాలు నడుస్తు న్నాయని ఎద్దేవా చేశారు. ఇరాన్ భారతదేశానికి స్నేహ పూర్వక దేశమని, చౌక ధరల కు చమురు సరఫరా చేసిన దేశంపై దాడులు జరుగు తుం డడం వలన మన దేశ ఆర్థిక ప్రయోజనాలకు తీవ్ర నష్టం జరుగుతు న్నది. భారత ప్రభుత్వం స్వతంత్ర మరియు అ




లీన విదేశాంగ విధానాన్ని పాటిస్తూ అమెరికా--ఇజ్రాయెల్ దాడులను ఖండించి, ప్రపంచ శాంతి మరియు దేశ సార్వభౌమత్వాన్ని కాపాడే వైఖరిని అవలంబించాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. ప్రపంచాన్ని యుద్ధాల మంట ల్లోకి నెట్టే అమెరికా యుద్ధోన్మా దాన్ని ప్రజలంతా ఐక్యంగా వ్యతిరేకించాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా కమిటీ సభ్యులు రాజశేఖర్ శెట్టి, లక్ష్మీనారాయణ నరసప్ప , సాంబ, నాగరత్నమ్మ దాడుబీ, పీడియాష్యు జిల్లా కమిటీ సభ్యులు వినోద్, అరుణోదయ రాజేష్ , లిబరేషన్ పార్టీ వలి పరశురాముడు బాలు బీమా , తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలపై పోలిస్ ల అరాచకం అప్రజాస్వామికం.

**మార్చి 03 ప్రజా జ్యోతి రిపోర్టర్: బి లోకేష్ :** అంగన్వాడీలపై రాష్ట్ర రాజధాని లో పోలిస్ ల అరాచకంగా అక్రమంగా ఈ రోజు తెల్లవారుజామున 4 గంటలకు దుర్మార్గపు వైఖరిని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాల లో భాగంగా పోలవరం జిల్లా రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయం దగ్గర నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు మట్ల వాణిశ్రీ, సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు కంభం, శాంతిరాజు తదితరులు నాయకులు మాట్లాడుతూతమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిన్న చలో విజయవాడ కార్యక్రమానికి వెళ్లిన అంగన్వాడి కార్యకర్తలు నిన్నటి నుండి ఆందోళన కొనసాగిస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు కూటమి ప్రభుత్వ యంత్రాంగం ఒక వైపు చర్చలు కొనసాగిస్తూనే ఈ రోజు తెల్లవారుజామున పోలీసులు పెద్ద ఎత్తున్న శిబిరంలోకి బలవంతంగా వెళ్లి వేలాది మందిని మూకుమ్మడిగా అరెస్టులు చేసి, టెంట్ కూల్చేసి, లైట్లు ఆపేసి మహిళలను బలవంతంగా ఈడ్చుకుంటూ అక్రమంగా బస్సుల్లోకి ఎక్కించారంటూ ఆవేదన వ్యక్తం చేశారు.చిన్న బిడ్డలతో చంకన ఎత్తుకుని ఈ కార్యక్రమంలో పాల్గొన్న అంగన్వాడీలు తల్లి బిడ్డల తో సహా అరెస్ట్ చేశారని తెలిపారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని,రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5 లక్షలు ఇవ్వాలని నిత్యావసర సరుకులు ధరలు రాకెట్ వేగంతో దూసుకుపోతుంటే అంగన్వాడీ ల వేతనం మాత్రం 11,500 దగ్గరే ఆగిపోయిందని పేర్కొన్నారు.ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని అడగడం అంగన్వాడి వర్కర్ల సమస్యలు పరిష్కారం చేయడం చేతకానితనానికి నిదర్శనం అని అన్నారు.గత వైసీపీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం లో 42 రోజుల చేసిన సమ్మెలో భాగంగా ఇదే తీరులో అక్రమ అరెస్టు లు చేసినప్పుడు పతివ్రత మాటలు మాట్లాడిన ప్రతిపక్షంలో ఉన్న కూటమి పెద్దలు ఈ రోజు అక్రమ అరెస్టులు చేయడం చాలా దుర్మార్గమని అన్నారు. గతం లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కూడా అంగన్వాడి లు పై నిరంకుశ వైఖరి ప్రారంభించిన వైసీపీ ప్రభుత్వం ఈ రోజు అడ్రస్ లేకుండా పోయిందని, గతంలో 10 సంవత్సరాలు అంగన్వాడి లు దెబ్బకి అధికారానికి దూరంగా ఉన్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు అంగన్వాడి లు గతం గుర్తుపెట్టుకోవాలి అన్నారు.ఇప్పుడు అదే గతి పడుతుందని ఈ సందర్భంగా చంద్రబాబుకు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు హెచ్చరిక చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకొని అరెస్ట్ చేసిన నాయకత్వాన్ని



విడుదల చేసి గత ప్రభుత్వం లో ఒప్పందం చేసుకున్న హామీలు తో పాటు కనీస వేతనం పై నిర్ణయం తీసుకొని జీతాలు పెంచేలా కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమానికి మద్దతుగా ఆశ వర్కర్స్, మధ్యాహ్నం భోజనం కార్మికులు పాల్గొని మద్దతు తెలియచేశారు. ఈ కార్యక్రమం లో సిఐటియు మండల కన్వీనర్ తీగల,శ్రీనివాస్, అంగన్వాడి జిల్లా నాయకులు బోనెం,సింగారమ్మ, కొమరం,మంగాయమ్మ. ఆశవర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు కొమరం, చెల్లయమ్మ, పుర్రె, పద్మ. మధ్యాహ్న భోజనం కార్మికులు యూనియన్ జిల్లా నాయ కులు వరలక్ష్మి,కూర,కుమారి తదితరులు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ ముందు అంగన్వాడీల ధర్నా!

### అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు: సిఐటియు నేతలు





**కూనవరం, మార్చి 03 (ప్రజా జ్యోతి):** విజయవాడలో అంగన్వాడీ కార్యకర్తల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా మంగళవారం కూనవరం పోలీస్ స్టేషన్ ఎదుట అంగన్వాడీ కార్యకర్తలు, సిఐటియు నాయకులు భారీ ధర్నా నిర్వహించారు. కూనవరం, వి.ఆర్.పురం మండలాలకు చెందిన వందలాది మంది అంగన్వాడీలు రోడ్డుపైకి వచ్చి తమ నిరసన గళాన్ని వినిపించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ.. తమ న్యాయమైన డిమాండ్ల కోసం శాంతియుతంగా నిరసన తెలుపుతున్న అంగన్వాడీలను విజయవాడలో అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. అరెస్టులతో ఉద్యమాన్ని అణచివేయాలని చూడటం ప్రభుత్వ అవివేకమని, వెంటనే అరెస్టయిన వారందరినీ బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నాతో ఆ ప్రాంతమంతా నినాదాలతో హోరెత్తింది. "అంగన్వాడీల ఐక్యత వర్ధిల్లాలి", "అక్రమ అరెస్టులు నశించాలి" అంటూ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ మొండి వైఖరి వీడకుంటే రాబోయే రోజుల్లో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కూనవరం, వి.ఆర్.పురం మండలాల అంగన్వాడీ యూనియన్ ప్రతినిధులు, సిఐటియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కోతులగుట్టలో రంగుల కేళి..
## ప్రకృతి సిద్ధంగా హోలీ సంబరాలు!









**కూనవరం, మార్చి 03 (ప్రజా జ్యోతి):** పోలవరం జిల్లా కూనవరం మండల పరిధిలోని కోతులగుట్ట గ్రామంలో మంగళవారం హోలీ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. వసంత రుతువు ఆగమనానికి ప్రతీకగా జరుపుకునే ఈ రంగుల పండుగను గ్రామస్తులందరూ ఏకమై ఒక పండుగలా నిర్వహించారు. ఉదయం నుంచే చిన్నా పెద్దా తేడా లేకుండా వీధుల్లోకి చేరి ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ 'హోలీ' శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పర్యావరణ హితంగా వేడుకలు నేటి కాలంలో మార్కెట్లో లభించే రసాయన రంగుల వల్ల కంటికి, చర్మానికి కలిగే హానిని గుర్తించిన కోతులగుట్ట గ్రామస్తులు ఈసారి వినూత్నంగా పండుగను జరుపుకున్నారు. కృత్రిమ రంగులకు స్వస్తి పలికి, ప్రకృతి సిద్ధమైన మోదుగు పూలతో తయారు చేసిన రంగులను ఉపయోగించి పర్యావరణ స్పృహను చాటుకున్నారు. అడవిలో విరిబూసిన మోదుగు పూలను సేకరించి, వాటితో సహజసిద్ధమైన రంగు నీళ్లను తయారు చేసుకుని వేడుకలు నిర్వహించడం అందరినీ ఆకట్టుకుంది. వెల్లివిరిసిన ఐక్యత గ్రామంలోని పురవీధులన్నీ రంగులమయమయ్యాయి. సాంప్రదాయ పద్ధతిలో డప్పు వాయిద్యాల మధ్య యువత నృత్యాలు చేస్తూ సందడి చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ.. మన సంస్కృతిని కాపాడుకుంటూనే, పర్యావరణానికి హాని కలగకుండా పండుగలు జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ఆప్యాయత అనురాగాల మధ్య కోతులగుట్టలో హోలీ సంబరాలు మిన్నంటాయి.

# రేపు జర్నలిస్టులకు హెల్మెట్ల పంపిణీ

### అనంతపురం ప్రెస్ క్లబ్ నందు పంపిణీ కార్యక్రమం
### మచ్చా రామలింగారెడ్డి
### రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్

అనంతపురం నగరంలోని ప్రెస్ క్లబ్ నందు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ నెల నాలుగో తారీఖున ఉదయం 10 గంటలకు ఉచిత హెల్మెట్లు పంపిణీ కార్యక్రమం జరుగుతుంది హెల్మెట్ల కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి మాత్రమే ఇవ్వడం జరుగుతుంది. వర్కింగ్ జర్నలిస్టులు గమనించగలరు వారు మాత్రమే సమావేశానికి రావాలి హెల్మెట్ల కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్న జిల్లావ్యాప్తంగా ఉన్న వర్కింగ్ జర్నలిస్టులందరూ ఉదయం 10 గంటలకు ప్రెస్ క్లబ్ కి వచ్చి వారి హెల్మెట్లు తీసుకొని పోగలరు
ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏపీ జర్నలిస్ట్ డెవలప్మెంట్ సొసైటీ

# మహిళల భద్రతే లక్ష్యం

### సైబర్ సెక్యూరిటీ డిజిటల్ సేఫ్టీపై అవగాహన కార్యక్రమం



**కనిగిరి మార్చి 3 ప్రజాజ్యోతి :** కనిగిరి పట్టణ పరిధిలోని కాశిరెడ్డి కాలనిలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా మంగళవారం మహిళలు,బాలికలు డిజిటల్ ప్రపంచంలో సురక్షితంగా ఉండేందుకు సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ సేఫ్టీపై అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.సోషల్ మీడియా వినియోగం పెరుగుతున్న ఈ కాలంలో ఆన్‌లైన్ మోసాలు, సైబర్ వేధింపులు, ఫేక్ అకౌంట్లు, ఓ టి పి మోసాలు వంటి ప్రమాదాల నుంచి రక్షణ పొందే విధానాలపై వివరించారు.ఈసందర్బంగా మున్సిపాలిటీ చైర్మన్ న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ డిజిటల్ ప్రపంచంలో జాగ్రత్తే రక్షణ అని, ప్రతి మహిళ తన డిజిటల్ భద్రతపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.డిజిటల్ యుగంలో, సైబర్ సెక్యూరిటీ అనేది వ్యక్తిగత మరియు వ్యాపార సమాచారం యొక్క భద్రతకు ఒక అవసరమైన కవచమని అన్నారు.కార్యక్రమంలో ఎ ఎస్ ఐ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ బలమైన పాస్‌వర్డ్లు ఎలా సెట్ చేసుకోవాలి ఒ టి పి, బ్యాంక్ వివరాలు ఎవరికీ చెప్పకూడదని ఫేక్ లింకులు, ఫిషింగ్ మెసేజెస్ గుర్తించడం సోషల్ మీడియా ప్రైవసీ సెట్టింగ్స్ వినియోగం పై అవగాహన కలిగించారు.ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ పార్వతి,పారా లీగల్ వాలంటీర్,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ, చట్టపరమైన రక్షణలుచట్టపరమైన చర్యలపై అవగాహనకలిగిస్తూ సైబర్ నేరాలపై ఫిర్యాదు చేసేందుకు 1930 హెల్ప్‌లైన్ మహిళల రక్షణ కోసం 181 హెల్ప్‌లైన్‌సైబర్ క్రైమ్ ఫిర్యాదుల కోసం అధికారిక పోర్టల్ వివరాలు తెలియజేశారు.అనంతరం ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో మెప్మా సి ఎల్ ఆర్ పి దీపిక, ఆర్ పి కళావతి,అంగన్వాడీ టీచర్,ఎస్ ఎచ్ జి మహిళలు,బాలికలు, ఎన్ జి ఒ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రేల ఆదివాసీ అద్భుత విజయం

### సెంచరీతో చెలరేగిన ప్రవీణ్







**కూనవరం, మార్చి 3 ( ప్రజా జ్యోతి ),:** కూనవరం : కూనవరం ప్రీమియర్ లీగ్ ఈ నెల 19 తేదీ నుండి పోలీస్ స్టేషన్ గ్రౌండ్ లో మొదలవ్వడం జరిగింది. ఈ టోర్నీలో 10 టీంలు పాల్గొన్నాయి. ఈ రోజు జరిగిన మ్యాచ్ లో కూనవరం, వి.ఆర్.పురం మ్యాచ్ లలో రేల ఆదివాసీ టీం టాస్ గెలిచి బ్యాటింగ్ తీసుకున్నారు. బ్యాటింగ్ దిగిన రేల ఆదివాసీ క్రికెట్ టీమ్ అద్భుత విజయాన్ని నమోదు చేసింది.రేల ఆదివాసీ 20 ఓవర్లకు 4 వికెట్లు కోల్పోయి 206 పరుగులు చేసింది. ఓపెనింగ్ దిగిన వర్మ 41 బాల్స్ కు 51పరుగులు, ప్రవీణ్ 63 బాల్స్ కు 108 పరుగులు చేయడం జరిగింది. బ్యాటింగ్ కు దిగిన వి.ఆర్.పురం జట్టు లక్ష్య సాధనలో 18 ఓవర్లలోనే 164 పరుగులు చేసి ఆలవుట్ అవ్వడం జరిగింది. అజేయ సెంచరీ చేసి నాలుగు వికెట్లు తీసిన ప్రవీణ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గెలుచుకోవడం జరిగింది. కూనవరం ప్రీమియర్ లీగ్ మొదటి సీజన్ లో అధ్బుత ప్రదర్శనతో రేల టీం నెట్ రన్ రేట్ లో ముందంజలో ఉందని రేలా కెప్టెన్ వినయ్ తెలిపారు.

బిసివి అధ్యక్షులు శివరామకృష్ణను మర్యాదపూర్వకంగా కలిసిన మడకశిర మండలం వై బి

# హళ్లి దళిత సంఘం నాయకులు



**మడకశిర: ప్రజా జ్యోతి: శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో అంజి: మార్చి 3:** శ్రీ సత్య సాయి జిల్లా మడకశిర మండలం వైబిహల్లి గ్రామంలో సమాన హక్కుల సాధకుడు సామాజిక ఉద్యమ నేత, రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు సంబంధించిన సూచనలు సలహాలు కోసం బీసీవి అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ ను గుట్టురు లోని తన నివాసంలో వైబిహల్లికి చెందిన రంగనాథ్ టీచర్ ఎం ఈ ఎఫ్ మండలాధ్యక్షుడు మరియు వైబిహల్లి రాజేష్ టిడిపి నాయకులు కలవడం జరిగినది ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు సంబంధించిన అనేక విషయాలు దళితుల సంక్షేమము విద్య ఉద్యోగ విషయాల పైన చర్చించడం జరిగినది అదేవిధంగా వైబిహల్లిలో ఏర్పాటు చేయబోయే మహనీయుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు విషయంలో అన్ని రకాలుగా బహుజన చైతన్య వేదిక సహాయ సహకారాలు అందిస్తుందని అంతేకాకుండా మహనీయుడు అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు విషయంలో నన్ను కలవడం చాలా గర్వంగా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా శివరామకృష్ణ పేర్కొనడం జరిగినది. వైబిహల్లి రఘునాథ్ రాజేష్ ఇరువురులు బహుజన చైతన్య వేదిక చేస్తున్న అనేక కార్యక్రమాల వల్ల ప్రజల సమస్యలు పరిష్కారమే కాకుండా చైతన్యవంతులవుతున్నారని ఈ సందర్భంగా వారు ప్రశంసించడం జరిగినది

## హిందూపూర్‌లో మహిళా దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహణ



**హిందూపూరం : ప్రజా జ్యోతి:** శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో అంజి :మార్చి 3:అల్ ఇందాద్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హిందూపూర్ పట్టణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా సాధికార వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.జిల్లా పోలీసు శాఖకు చెందిన ఎస్పీ సతీష్ కుమార్ డీఎస్పీ సీఐలు సహా పలువురు పోలీసు అధికారులు ట్రస్ట్ పిలుపుమేరకు హాజరై రక్తదాతలను ప్రోత్సహించారు ముఖ్యంగా ఎస్పీ సతీష్ కుమార్ స్వయంగా శిబిరాన్ని సందర్శించి నిర్వాహకులతో సన్నిహితంగా మాట్లాడి కార్యక్రమం విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించారుఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షుడు ఎం.డి.ఎస్ అమన్ తమ ట్రస్ట్ నిర్వహిస్తున్న వివిధ సేవా కార్యక్రమాల గురించి ఎస్పీ గారికి వివరించారు వాటిని ఆసక్తిగా విన్న ఎస్పీ గారు, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో అవసరమని అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ట్రస్ట్ సభ్యులను ప్రోత్సహించారురక్తదాన శిబిరంలో మొత్తం 20 మంది సభ్యులు స్వచ్ఛందంగా రక్తదానం చేయడం విశేషం. వారి సేవాభావం సమాజానికి ఆదర్శంగా నిలిచింది ఒకరి రక్తదానం మరొకరి ప్రాణాలను రక్షించగలదు అనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి తీసుకువెళ్లారు.ఎస్పీ గారిని ప్రత్యక్షంగా కలుసుకుని, వారి ప్రోత్సాహాన్ని అందుకోవడం తమకు ఎంతో ఆనందంగా ఉందని ట్రస్ట్ సభ్యులు తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ సేవా కార్యక్రమం మహిళా సాధికారతతో పాటు మానవతా విలువలను ప్రతిబింబిస్తూ సమాజానికి మంచి సందేశాన్ని అందించింది

## శిథిలావస్థలో మారెమ్మ అమ్మవారి గుడి...

పునర్నిర్మాణం చేయాలని గ్రామస్తుల విజ్ఞప్తి

కులే స్థితిలో మారెమ్మ గుడి

పగుళ్లతో ప్రమాదకరంగా మారిన గుడి భవనం





**మార్చి 3 మైలవరం (ప్రజా జ్యోతి )న్యూస్ :** కడప జిల్లా మైలవరం మండలం తొర్రివేముల గ్రామంలో ఉన్న మారెమ్మ అమ్మవారి గుడి ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుంది. గ్రామ ప్రజల భక్తి విశ్వాసాలకు ప్రతీకగా ఉన్న ఈ గుడి గోడలు పెద్ద పగుళ్లతో పాడైపోయి ఎప్పుడు కూలిపోతుందో అన్నట్టుగా ప్రమాదకరంగా మారింది.గుడి గోడలు పగిలిపోవడం, పైకప్పు కూడా దెబ్బతినడంతో భక్తులు గుడిలోకి వెళ్లి పూజలు చేయడానికి భయపడుతున్నారు. అయినప్పటికీ గ్రామస్తులు తమ భక్తిని కొనసాగిస్తూ ప్రతిరోజూ అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్నారు. ప్రత్యేక పండుగల సమయంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించుకుంటారు.ఇటీవల కాలంలో గుడి పరిస్థితి మరింత దారుణంగా మారడంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గుడి పూర్తిగా కూలిపోతే భక్తులకు ప్రమాదం జరిగే అవకాశముందని వారు చెబుతున్నారు.ఇప్పటికైనా అధికారులు అలాగే ప్రజాప్రతినిధులు స్పందించి మారెమ్మ అమ్మవారి గుడి పునర్నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని తొర్రివేముల గ్రామ ప్రజలు కోరుతున్నారు. భక్తులు సురక్షితంగా పూజలు చేసుకునేలా గుడిని మరమ్మతులు చేసి అభివృద్ధి చేయాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## లీకేజీ కొళాయి వల్ల రోడ్డుపై నిలిచిన నీరు

తొర్రివేముల లో దయనీయంగా మారిన రహదారి

రాత్రి వేలలో ద్విచక్ర వాహన దారులకు ప్రమాదం



**మార్చి 3 మైలవరం ( ప్రజా జ్యోతి న్యూస్ ) :** కడప జిల్లా మైలవరం మండలం తొర్రివేముల గ్రామంలో ప్రధాన రహదారి దయనీయ స్థితిలో ఉంది. గ్రామంలో లీకేజీ అయిన నీటి కొళాయి కారణంగా రోడ్డుపై ఎప్పుడూ నీరు నిలిచిపోతుంది. దీంతో రహదారి మొత్తం బురదగా మారి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ప్రత్యేకంగా రాత్రి సమయంలో నీరు నిలిచిన గుంతలు కనిపించకపోవడంతో ద్విచక్ర వాహనదారులు కింద పడిన ఘటనలు కూడా చోటుచేసుకున్నాయి. ఈ పరిస్థితి వల్ల గ్రామస్థులు భయాందోళనకు గురవుతున్నారు.సంబంధిత అధికారులు వెంటనే స్పందించి లీకేజీ కొళాయిని సరిచేసి రహదారిని మరమ్మతులు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు

# రారండోయ్ వేడుకచూద్దాం!

రామయ్య పెళ్లి కొడుకాయేనే!..

అందరూ ఆహ్వానితులే!..

శ్రీరామగిరి దేవస్థానం చైర్మన్ పెందుర్తి సుదర్శన్ రావు!..





**వి.ఆర్.పురం,మార్చి3(ప్రజాజ్యోతి)**రారండోయ్ వేడుక చుద్దాం.రామయ్యను పెళ్ళికొడుకుని చేస్తున్నాం.అంటూ దేవస్థానం చైర్మన్ పెందుర్తి సుదర్శన్ రావు,మండల ప్రజలను ,భక్తులను గ్రామస్తులను కోరారు.ప్రతీ సంత్సరం చైత్రశుద్ధ పౌర్ణమి హోళీపండుగ మరుసటిరోజు ఆనవాయితీగా వస్తుంది. ఈసంత్సరం చంద్రగ్రహణం ఉండటంతో 4వ తారీకున పండితులు ఆలయ అర్చకులు పురుషోత్తమా చార్యులు అందరూ కలిసి రామయ్యను పెళ్లి కొడుకును చేసే తంతు నిర్ణయించుకున్నారని ఆయన వివరించారు.శ్రీరామగిరి ఆత్యద్మీకంగా చరిత్రాత్మకంగా ఎంతో ప్రసిద్ధిగాంచిన దక్షిణముఖ అద్భుతమైన పుణ్యక్షేత్రమని ఆయన తెలిపారు.సాక్షాత్తు శ్రీరాముడు నడయాడిన మహోద్భుతమైన పుణ్యక్షేత్రంలో రామ య్యను పెళ్ళికొడుకు చేసే అద్భుతమైన వేడుక కల్లారా చూసి తరించాలని కోరారు.రాముని చరితం విన్నా,చదివినా,ఎంతో పుణ్యంమని అలాంటి రాముణ్ణి పెళ్ళికొడుకునిచేసే టైం,చూసే భాగ్యంకలగడం ఎంతో పుణ్యమన్నారు.రామానామంలోనే అద్భుతమైన పవర్ ఉందని అందరూ రావాలని శ్రీరాముని పెళ్ళికొడుకు వేడుక చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# అడవులు అరుస్తున్నాయి..మనం వినాలి

- ప్రముఖ పర్యావరణవేత్త భాస్కర్ రెడ్డి

- బ్రహ్మంగారు కాలజ్ఞానం చెప్పినట్టు

వన్యప్రాణులతో మనుషులు సహజీవనం తప్పదా



**హిందూపురం: ప్రజా జ్యోతి:** శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో అంజి: మార్చి 3:మార్చి 3న ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా ప్రముఖ పర్యావరణ వేత్త భాస్కర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ప్రకృతి సంపదలో కీలకమైన వన్యప్రాణులు మరియు అరణ్య వనరుల సంరక్షణపై అవగాహన కల్పించడం ఈ దినోత్సవం ప్రధాన ఉద్దేశ్యం. 2013లో ఐక్యరాజ్యసమితి సాధారణ సభ ఈ దినోత్సవాన్ని ప్రకటించింది. 1973లో అమలులోకి వచ్చిన సీ ఐ టీ ఈ ఎస్ ఒప్పందాన్ని స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమం నిర్వహించబడుతోంది.ప్రకృతి ఒక సమతుల్య వ్యవస్థ అడవుల్లోని ప్రతి జీవి పులి జింక పక్షి పురుగు ప్రకృతి చక్రంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది ఒక జాతి అంతరించిపోతే ఆ ప్రభావం మొత్తం పర్యావరణంపై పడుతుంది జీవ వైవిధ్యం క్షీణిస్తే ఆహార భద్రత నీటి వనరులు వాతావరణ సమతుల్యత అంత దెబ్బతింటాయని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారుఇటీవలి కాలంలో కొందరి తన స మూలంగా అడవుల నరుకుతు ప్రకృతి విద్య ఉత్సవానికి పాల్పడుతున్నారు అలాగే పరిశ్రమల విస్తరణ రహదారుల నిర్మాణం కారణంగా వన్యప్రాణుల నివాసాలు తగ్గుతున్నాయి అక్రమ వేట జంతు భాగాల స్మగ్లింగ్ ఇంకా పూర్తిగా ఆగలేదు వాతావరణ మార్పుల ప్రభావం కూడా స్పష్టంగా కనిపిస్తోంది ఫలితంగా మానవ జంతు ఘర్షణలు పెరుగుతున్నాయి గ్రామాల దగ్గర చిరుతలు కనిపించడం పంట పొలాల్లోకి అడవి పందులు రావడం వంటి ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం జీవ వైవిధ్య పరంగా ప్రత్యేక స్థానం కలిగి ఉంది నల్లమల అరణ్యాలు శ్రీ వేంకటేశ్వర జాతీయ ఉద్యానవనం రోల్లపాడు అభయారణ్యం వంటి ప్రాంతాలు అనేక అరుదైన జాతులకు నిలయంగా ఉన్నాయి

రోల్లపాడు అభయారణ్యంలో అరుదైన పక్షులు సంరక్షించబడుతున్నాయి అయితే సంరక్షణ చర్యలు మరింతగా బలపరచాల్సిన అవసరం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు

శ్రీ సత్యసాయి జిల్లా ప్రధానంగా పొడి ప్రాంతంగా ఉన్నప్పటికీ కొండలు చిన్న అడవులు వ్యవసాయ భూములతో ప్రత్యేకత కలిగి ఉంది పెనుకొండ హిందూపురం పరిసర ప్రాంతాల్లో అడవి జంతువుల సంచారం కనిపిస్తోంది ఇటీవల అడవి పందులు పంటలను నాశనం చేస్తున్న ఘటనలు రైతులను ఆందోళనకు గురిచేస్తున్నాయి అడవుల విస్తీర్ణం తగ్గడం నీటి వనరుల కొరత కారణంగా జంతువులు గ్రామాలవైపు వస్తున్నాయని అధికారులు చెబుతున్నారు

వన్యప్రాణుల సంరక్షణ కోసం ప్రభుత్వం 1972లో వన్యప్రాణి సంరక్షణ చట్టాన్ని అమలు చేసింది ప్రాజెక్ట్ టైగర్ ప్రాజెక్ట్ ఎలిఫెంట్ వంటి కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయి రాష్ట్రంలో పలు జాతీయ ఉద్యానవనాలు అభయారణ్యాలు ఏర్పాటు చేయబడ్డాయి అయినప్పటికీ చట్టాలు మాత్రమే సరిపోవు ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకం

ప్రజలు ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం చెట్లు నాటడం అక్రమ వేటపై సమాచారం ఇవ్వడం వంటి చర్యల ద్వారా తమ వంతు బాధ్యత నిర్వర్తించాలి పాఠశాలలు యువత స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేస్తే మాత్రమే నిజమైన మార్పు సాధ్యమవుతుంది

ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం మనకు ఒక గంభీరమైన సందేశాన్ని అందిస్తోంది వన్యప్రాణులను కాపాడటం అంటే మన భూమిని మన భవిష్యత్తును కాపాడటమే అడవుల్లో పులి గర్జన కొనసాగాలి పక్షుల కిలకిలరాగం వినిపించాలి ప్రకృతి మనకు ఇచ్చిన వరాలను సంరక్షించడం ప్రతి ఒక్క పౌరుడి బాధ్యతగా మారాలి అనీ ప్రముఖ పర్యావరణవేత్త భాస్కర్ రెడ్డి మీడియా సమావేశంలో తెలియజేశారు

## అమ్మవారిశాలలో 6,7,8 తేదీలలో ప్రవచనాలు



**మార్చ్ 3 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** స్థానిక మెయిన్ బజార్ లో వున్న శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి దేవస్థానం (అమ్మవారిశాల)లో ఈనెల 6వ తేది శుక్రవారం, 7వ తేది శనివారం, 8వ తేది ఆదివారం ప్రతిరోజు సాయంత్రం 6.30 గంటల నుండి రాత్రి 8.30 గంటల వరకు డాక్టర్ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రిచే మహాభారతం శ్రీ కృష్ణరాయబారం, శ్రీ లక్ష్మి నరశింహ్మ ఆవిర్భావం అనే అంశములపై విశేష ప్రవచనాలు జరుగుతాయని ఆర్యవైశ్య సభ సభ్యులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావున ప్రజలు పాల్గొని ఆలకించాలని సూచించారు.

## అహోబిలంలోఅంగరంగ వైభవంగా ప్రారంభమైన బండలాగుడు పోటీలు.





**రుద్రవరం మార్చి 03 ప్రజా జ్యోతి న్యూస్ :** అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం బండలాగుడు పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి.మాజీ శాసనసభ్యులు దివంగత గంగుల తిమ్మారెడ్డి జ్ఞాపకార్థంగా 2005 సంవత్సరం నాటినుండి గంగుల సుదర్శన్ రెడ్డి ప్రారంభించినేటికీ గంగుల కుటుంబీకులు వంశపారంపరంగా. కొనసాగిస్తున్నబండలాగుడు పోటీలు గంగుల కుటుంబ సభ్యుల సారధ్యంలోనంద్యాల మాజీ పార్లమెంట్ సభ్యులు గంగుల ప్రతాపరెడ్డి ,మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి ,రామతీర్థం పుట్టాలమ్మ మాజీ చైర్మన్ గంగుల మనోహర్ రెడ్డి ,సీనియర్ నాయకులు. గంగుల సుదర్శన్ రెడ్డి ఆళ్లగడ్డ మాజీ శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి ,యువ నాయకులు. గంగుల ఫణి కృష్ణారెడ్డి గంగుల భరత్ కుమార్ రెడ్డి ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గంధ వీర రాఘవ రెడ్డి ఆధ్వర్యంలోరాష్ట్రస్థాయి.4పండ్ల వృషభరాజములబండలాగుడు పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి.మొదటి జత దొర్నిపాడు గ్రామానికి చెందిన వృషభరాజములను నంద్యాల మాజీ పార్లమెంట్ సభ్యులు గంగుల ప్రతాపరెడ్డి చేతుల మీదుగాప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# మూడేళ్ళుగా నిరీక్షణ?






### 2023లోనే కొత్త పెన్షన్ల నిలిపివేత!..

### ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,రాకతో చిగురించిన కొత్త ఆశలు!..

### కూటమి ప్రభుత్వంపై అపారమైన నమ్మకం!..

**వి.ఆర్.పురం,మార్చి3(ప్రజాజ్యోతి)**గతప్రభుత్వహయాంలో పెన్షన్లకు దరఖాస్తు చేసుకునే అవకాశం లేక పెన్షన్లకు దూరమైన వందలాది మంది మండలంలో ఎదురు చూస్తున్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక 22నెలల కాలంలో ఆశా వాహుల సంఖ్య రెండింతలు పెరిగింది.కూటమి ప్రభుత్వం వచ్చిరాగానే3000/-వేల రూపాయల నుండి ఏకంగా 4000/-వేల రూపాయల నగదు పెంచడంతో వృద్దుల,వితంతువులు ఆశలు మరింత పెరిగాయి.ఈనేపథ్యంలో నిరంతరాయంగా!అర్హులైన వృద్ధులు,వితంతువులు,ప్రభుత్వ సచివాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.దరఖాస్తులు, వినతులు,వెల్లువెత్తుతున్నాయి.గ్రీవెన్స్ లో కూడా దరఖాస్తులు చేస్తున్నారు.ఈపరిస్థితిని ప్రభుత్వం అర్ధంచేసుకోవాలని వృద్ధులు వేసుకోవడం విశేషం.

2014 నుండి2019 వరకు నెలనెలా పెన్షన్ దరఖాస్తు చేసుకునే అవకాశం!...

....గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హాయాంలో2014–2019 మధ్యన పెన్షన్ల నమోదు ప్రక్రియ నెలనెలా నిరంతరాయంగా నడిచిందని సీనియర్ సిటీజన్లు చెప్పుకొచ్చారు.అప్పుడు ప్రతీ నెలా పరిశీలించి పెన్షన్ ఇచ్చేవారు. నాటి రోజులు మళ్లీ రావాలని వృద్దులు,వితంతువులు,కోరుతున్నారు.వై.సి.పి.నెల నెలా పెన్షన్ విధానానికి స్వస్తి చెప్పి 6 నెలలకు ఒకసారి దరఖాస్తు చేసుకునే విధానాన్ని తెపైకి తెచ్చిచింది.కూటమి ప్రభుత్వం వచ్చి 22మాసాలు దాటుతున్న ఇప్పటివరకు దరఖాస్తు స్వీకరణలు లేవు.2023 నుండి నూతన పెన్షన్లు మంజూరి చేసిన దాఖలాలు కనిపించడంలేదు. రాష్ట్రం మొత్తం లో లక్షల్లో పెన్షన్ దార్లు ఉండగా విలీన మండలాల్లో వందలాది మంది ఉన్నారని ప్రభుత్వం వెంటనే నూతన పెన్షన్ల దరఖాస్తులు స్వీకరించి నూతన పెన్షన్లు ఇవ్వాలని కోరుతున్నారు. ఎంతో మంది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,ఎప్పుడు సైట్ ఓపెన్ చేస్తారోనని ఎదురు చూస్తున్నారు.మార్చి తర్వాతైనా పెన్షన్లు ఇస్తారా లేదా అనే మీమాంసంలో లబ్ధిదారులు ఎదురు చూస్తున్నారు.

# "దారి చూపించండి సార్"

## అంటూ బురదలో మోకాళ్లపై విద్యార్థులు నిరసన!

**మార్చి 3 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్** : కడప జిల్లాలో హృదయాన్ని కలచివేసే ఘటన చోటుచేసుకుంది. రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్న ఓ గ్రామం... సమస్యను ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోని అధికారులు... చివరకు విద్యార్థులు, మహిళలు బురదలో మోకాళ్లపై కూర్చొని వినూత్న నిరసన చేపట్టారు. దారి కావాలని వేడుకుంటూ ఆవేదన వ్యక్తం చేశారు.మైదుకూరు నియోజకవర్గం, చాపాడు మండలం, ఎన్.ఓబాయపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని తిప్పిరెడ్డిపల్లెలో గ్రామానికి వెళ్లే రహదారి పగలగొట్టి నెలలు గడుస్తున్నా ఇప్పటికీ మరమ్మత్తులు చేపట్టలేదు. దీంతో రహదారి మొత్తం నీరు, బురదతో నిండిపోయి గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో గ్రామ మహిళలు, విద్యార్థులు రోడ్డుపైనే బురదలో మోకాళ్లపై కూర్చొని "మాకు దారి చూపించండి సార్" అంటూ నిరసన తెలిపారు. మా ఊరికి అంబులెన్స్ రావాలన్నా దారి లేదు. గ్రామంలో ఎవరైనా చనిపోతే మృతదేహాన్ని తీసుకెళ్లడానికి కూడా సరైన రహదారి లేదని గ్రామస్తులు వాపోతున్నారు."మా ఓట్లు మాత్రమే మీకు అవసరమా... మా బాధలు కనిపించవా?" అంటూ మహిళలు, విద్యార్థులు అధికారులను ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా స్పందించి తక్షణమే రహదారి నిర్మించాలని గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



## ఘనంగా శ్రీ కొండ సింగరాయ స్వామి ఆరాధన మహోత్సవం





**బ్రహ్మంగారి మఠం– ప్రజా జ్యోతి మార్చి 3 :** బ్రహ్మంగారి మఠం మండలంలో శ్రీ జగన్మాత ఈశ్వరి దేవి గృహ కు వెళ్లే మార్గంలో ఉన్న శ్రీ కొండా సింగరాయ స్వామి ఆరాధన మహోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఈవో రామలింగారెడ్డి, స్థానిక ప్రజలు పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు, భజన కార్యక్రమాలు చేశారు.ఈ కార్యక్రమానికి స్థానికులు బిఎస్ నారాయణరెడ్డి, పూసల భాస్కర్, సుబ్బరాయుడు, పెసల ఈశ్వర్ రెడ్డి, భోగి రెడ్డి బ్రహ్మానందరెడ్డి, ఉమాపతి, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## విద్యార్థినులకు భద్రతపై అవగాహన కల్పించిన పోలీసులు



**తాళ్లపూడి, మార్చి 3, ప్రజాజ్యోతి న్యూస్ :** తాళ్లపూడి మండలం గజ్జరం గ్రామంలో ఉన్న డీసీఎం హోమ్ లో మంగళవారం విద్యార్థినులకు మహిళా భద్రతపై ఎస్సై టి రామకృష్ణఅవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు అలాగే సెల్ ఫోన్లకు దూరంగా ఉండి ఉపాధ్యాయులుతల్లిదండ్రులు చెప్పినట్లు నడుచుకుంటూ చదువుపై దృష్టిసారిస్తే భవిష్యత్తుబాగుంటుందన్నారుఅదేవిధంగా ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాగే అపరిచిత వ్యక్తుల పట్ల పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు ఆపద సమయంలో పోలీసులకు సమాచారం అందిస్తే రక్షణ కల్పిస్తామని తెలిపారు

## మడకశిర నియోజకవర్గంలో పోలీసుల వేగవంతమైన చర్య

ప్రజల ప్రశంసల వర్షం

**మడకశిర, మార్చి3 (ప్రజా జ్యోతి) సత్యసాయి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** శ్రీ సత్య సాయి జిల్లా మడకశిర నియోజకవర్గంలో పోలీసులు తమ కర్తవ్యనిష్ఠను మరోసారి చాటుకున్నారు. రొళ్ల మండలం హెచ్. వద్రహట్టి గ్రామానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన నలుగురు సభ్యులు అదృశ్యమవడంతో స్థానికంగా కలకలం రేపింది. సుబ్బమ్మ కూతురు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి, వెంటనే శోధన చర్యలు ప్రారంభమయ్యాయి.ఎస్పీ సతీష్ కూరూర్, పెనుకొండ డివిజన్ డీఎస్పీ నరసింగప్ప ఆదేశాల మేరకు మడకశిర రూరల్ సీఐ రాజ్‌కుమార్, రొళ్ల ఎస్సై గౌతమి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటయ్యాయి. రెండు టీమ్‌లుగా విభజించి ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల పలు గ్రామాల్లో జల్లెడ పట్టారు. నిరంతర శ్రమతో అదృశ్యమైన సుబ్బమ్మ, లక్ష్మీ, రోహిణి, రచనలను గుర్తించి రొళ్ల పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కేవలం రెండు రోజులలోపే కేసు ఛేదించినందుకు మడకశిర నియోజకవర్గ ప్రజలు పోలీసులపై ప్రశంసల వర్షం కురిపించారు."శభాష్ పోలీస్" అంటూ అభినందనలు తెలిపారు. కుటుంబ సభ్యులు కూడా పోలీస్ శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఘటన మరోసారి నిరూపించింది -- పోలీసుల వేగవంతమైన స్పందన, సమర్థవంతమైన శోధన, ప్రజల విశ్వాసాన్ని గెలుచుకోవడంలో కీలక పాత్ర పోషిస్తాయి.

## అహోబిలం క్షేత్రాన్ని దర్శించుకున్న జేఎన్టీయూ వైస్ చాన్స్ లర్



**ఆళ్లగడ్డ మార్చి 03 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో మంగళవారం అనంతపురం జేఎన్టీయూ యూనివర్సిటీ వైస్ చాన్స్ లర్ (ఉపకులపతి) డాక్టర్ హెచ్ సుదర్శన్ రావు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎగువ అహోబిలం లో వెలసిన శ్రీ జ్వాలా నరసింహస్వామి, శ్రీ చెంచులక్ష్మి అమ్మవార్లను, దిగువ అహోబిలంలోని శ్రీ ప్రహ్లాద వరదస్వామి, శ్రీదేవి భూదేవి అమ్మవార్లను కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దిగువ అహోబిలంలో జరిగిన రథోత్సవం కార్యక్రమంలో కూడా ఆయన పాల్గొన్నారు.అర్చకులు వైస్ ఛాన్సర్ సుదర్శన్ రావుకు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి శాలువాతో సత్కరించారు.ఆయన వెంట ఫార్మసిస్ట్ మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరం పట్టణంలో పర్యటించిన ముద్రగడగిరి బాబు



**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రజా జ్యోతి రిపోర్టర్:** బి ఎస్ వి ప్రసాద్

ఏలేశ్వరం పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ శిడగం వెంకటేశ్వరరావు గారు ఇటీవలే ఆపరేషన్ చేయించుకుని హాస్పిటల్లో వైద్యం తీసుకుంటున్న నేపథ్యంలో ఈరోజు ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు గారు వారిని కలిసి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని వారు త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం పట్టణ కౌన్సిలర్లు, వైసిపి నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు

## డ్రగ్స్ గంజాయి మద్యం మాదకద్రవ్యాలు నిషేధించాలని ఐద్వా ఆధ్వర్యంలో సదస్సు



**మార్చి 3 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సమావేశముసర్వేశ్వరి అధ్యక్షతన జరిగింది అనంతరం ఐద్వా రాష్ట్ర కార్యదర్శి సావిత్రమ్మ గారు మాట్లాడుతూ రాష్ట్రంలో విచ్చలవిడిగా మద్యం సేవించి గంజాయి అలవాటు పడి మహిళలపై దాడులు చేయడము అలవాటుగా మారిందని ప్రభుత్వం వీటిని రద్దు చేయాలని అన్నారు ఎన్నో కుటుంబాలు మద్యం వలన చిన్నాభిన్నం అవుతున్నాయని ప్రభుత్వం కళ్ళు తెరిచి వీటిని నిషేధించాలని అన్నారు గంజాయి మత్తులో చిన్నారులను చిదిమేస్తున్నారు అభం శుభం తెలియని ఎంతో మంది జీవితాలు సమాజంలో ఎదగాల్సిన వారు ఇటువంటి దుర్మార్గులచేతిలో కడతేరిపోతున్నారు వీటికి వ్యతిరేకంగా మాట్లాడితే వారిని నిర్బంధించి వారిపై కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారు అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని రాష్ట్ర కేంద్రప్రభుత్వాలపై అసహనం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ముంతాజ్ బేగం ఐద్వా కార్యదర్శి వెంకటసుబ్బమ్మ, లక్ష్మీదేవి, ఝాన్సీ, విజయ కుమారి, గురమ్మ, రాములమ్మ, లావణ్య, సిఐటియు కార్యదర్శి విజయ్ కుమార్ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ మున్సిపల్ యూనియన్ కార్యదర్శి డివైఎఫ్ఐ కార్యదర్శి శివకుమార్, డేవిడ్, శేఖర్, భానుమతి, చెన్నమ్మ, చైతన్య మహిళా సంఘం పద్మ, హరిత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిర కార్యక్రమం ఏర్పాటు



**ఆళ్లగడ్డ మార్చి 03 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆళ్లగడ్డ మండలంలోని దిగువ అహోబిలంలో మంగళవారం రథోత్సవం సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ, గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. రెండు రోజులపాటు భక్తుల కోసం వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. సొసైటీ చైర్మన్ దస్తగిరి, ఆర్ ఎం పిడబ్ల్యూ అధ్యక్షుడు నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి ఏటా బ్రహ్మోత్సవాలలో గత కొద్ది సంవత్సరాలుగా భక్తులకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. మొదటి రోజున 500 మంది రోగులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి విజయకాంత్ రెడ్డి, కోశాధికారి తిరుపాల్ యాదవ్, వైద్య సంక్షేమ సంఘం సభ్యులు ఎస్ బి వీరేష్, ఈశ్వరయ్య, మౌలాలి, నాగేశ్వరరావు, డాక్టర్ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మఠాధిపతి శ్రీ శ్రీశ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వామిని ఘనంగా సన్మానించిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం కమిటీ



బ్రహ్మంగారి మఠం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ వీరధర్మజ వెంకటాద్రి స్వామివారి పట్టాభిషేకమునకు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం

**బ్రహ్మంగారిమఠం– ప్రజా జ్యోతి మార్చి 3 :** ఆర్యవైశ్య సభ వారు అన్నప్రసాద కార్యక్రమమునకు (70 టిక్కీల బియ్యం) లక్ష రూపాయల విరాళాలు సేకరించిన ఆర్యవైశ్య సభ అధ్యక్షులు అయ్యపు వెంకట సురేష్ బాబు ఆధ్వర్యంలో దత్తాత్రేయ, పిపిఎన్ ప్రసాద్ కి స్వామివారి ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య సభ అధ్యక్షులు మరియు కమిటీ మెంబర్లు అందరూ పాల్గొని జయప్రదం చేయడం జరిగింది.ఈ విరాళాలు ఇవ్వడానికి సహకరించిన దాతలు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను అని తెలిపారు.

# రైతు కష్టం..అగ్గి పాలు

## పత్తి పంటకు అంటుకున్న నిప్పు....భారీగా పత్తి పంట దగ్ధం



**హోళగుంద, మార్చ్ 3,ప్రజా జ్యోతి న్యూస్:–** పత్తి పంటకు నిప్పు అంటుకొని మంటల్లో కాలి బూడిదైన సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఆరుగాలం శ్రమించి రైతు పండించిన పత్తి పంట ప్రమాదవశాత్తు ఒక్కసారిగా మంటలు వ్యాప్తి చెంది 25 క్వింటాళ్ల పత్తి పంట అగ్నికి ఆహుతి అయ్యింది.ఈ సందర్భంగా బాధిత రైతు నరసయ్య వివరాలు వెల్లడిస్తూ 10 ఎకరాల పత్తి పంటకు దాదాపు లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి పంటను పొలంలోనే ఎండకు ఆరబెట్టుకోవడం జరిగింది. అయితే మధ్యాహ్న సమయంలో ప్రమాదవశాత్తు మంటలు అంటుకొని పత్తి పంట పూర్తిగా కాలిపోయిందని అన్నారు.సంవత్సరమంతా కష్టపడి పండించిన పంట ఇలా మంటల్లో కాలి బూడిదవడంతో రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. దాదాపు 25 క్వింటాళ్ల పత్తి విలువ దాదాపు రూ.2 లక్షల వరకు నష్టం వాటిల్లిందని రైతు కంటతడి పెట్టాడు.నష్టపోయిన రైతు నరసయ్యను ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు, గ్రామస్తులు డిమాండ్ చేశారు.

# నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు







- మండలంలో ఫైర్ క్రాకర్స్ దుకాణాలను , ఎక్సుక్లూజివ్ గో డౌన్ లలో ఆకస్మిక తనిఖీ
- క్వారీలో వినియోగించే పేలుడు పదార్థాలు , రికార్డుల నిర్వహణ పై పరిశీలన
- క్వారీ నిర్వాహకులు , కార్మికులతో సమీక్ష నిర్వహించిన డీఎస్పీ వివేకానంద
- ప్రభుత్వం నిర్దేశించిన భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశాలు
- కార్మికుల బాధ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి
- రాత్రి సమయంలో భారీ ఎత్తున పేలుడు లు నిర్వహించడం పై ఆగ్రహం
- ఇండ్లలో పేలుడు పదార్థాలను నిల్వ చేస్తే కఠిన చర్యలు తప్పవు
- క్వారీల నిర్వహణ పై పోలీసులు పర్యవేక్షణ ఎల్లవేళలా ఉంటుంది
- డీఎస్పీ వివేకానంద

**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్:**పొందూరు మండల పరిధిలో నిర్వహిస్తున్న క్వారీలలో ఎటువంటి ప్రమాదాలు లేకుండా అప్రమత్తంగా ఉండాలని డీఎస్పీ వివేకానంద సూచించారు. మంగళవారం నాడు పొందూరు మండలం బురిడి కంచరాం , పిల్లలవలస లో ఫైర్ క్రాకర్స్ దుకాణా లను,లైదాం ,రెడ్డిపేట ,కల్యాణి పేట లో గల ఫైర్ ఎక్సూజివ్ గో డౌన్ లను ఆకస్మిక తనిఖీ చేశారు.క్వారీలో నిర్వహి స్తున్న పేలుడు పదార్థాల నిల్వ గదులను ,భద్రతా ప్రమాణాలు , రికార్డుల నిర్వహణ వంటి అంశాలపై పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అని తనిఖీ చేశారు. పేలుడు పదార్థాల వినియోగ సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలు ,రక్షణ పరికరాల వినియోగం ,ప్రమాద నివారణా చర్యలు వంటి అంశాలపై ఆరా తీశారు.అనంతరం కృష్ణాపురం ఆనంద ఆశ్రమ సమీపంలో క్వారీ నిర్వాహకులు , కార్మికులతో సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలన్నారు.అనుమతులు లేకుండా పేలుడు పదార్థాలను నిల్వ చేయడం ,రికార్డులు సక్రమంగా నిర్వహించకపోవడం వంటి ఉల్లంఘనలు గమనించినట్లైతే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. క్వారీలలో పనిచేసే కార్మికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ,భద్రతా ప్రమాణాలను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చునని తెలిపారు. రాపాక ,కృష్ణాపురం , ఇల్లయ్యగారి పేట గ్రామాలలో కొంతమంది నిర్వాహకులు పేలుడు పదార్థాలను ఇండ్లలో నిల్వ చేస్తున్నారని ,ఇది అత్యంత ప్రమాదకరమని తెలిపారు. ఎవరైనా ఇండ్లలో పేలుడు పదార్థాలు నిల్వచేస్తే తమకు తక్షణమే సమాచారం ఇవ్వాలని అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. రాత్రి సమయంలో భారీ ఎత్తున పేలుడు లు జరపడం వల్ల స్థానికుల నుండి పిర్యాదులు వస్తున్నాయని ఈ విషయాన్ని గుర్తించి పేలుడు తీవ్రతను తగ్గించాలని , జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు .క్వారీల నిర్వహణ పై పోలీస్ యంత్రాంగం ఎల్లవేళలా పర్యవేక్షిస్తుందని ,నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆమదాలవలస సి. ఐ సత్యన్నారాయణ , తహసీల్దార్ వెంకటేష్ రామానుజుల , పొందూరు ఎస్. ఐ సత్యన్నారాయణ , ఫైర్ ఆఫీసర్ దుర్గా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీమ ఎత్తిపోతల వైయస్ జగన్ మానస పుత్రిక

- ఎత్తిపోతల పథకానికి చంద్రబాబు అడుగడుగునా అడ్డంకే
- రాయలసీమ లిఫ్ట్ పూర్తి అయితే.. రైతాంగం గుండెల్లో వైయస్ జగన్ శాశ్వతంగా నిలిచిపోతారు
- దీని సాధన కోసం వైఎస్ఆర్సిపి మహోద్యమం
- వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి, కమలాపురం నియోజకవర్గ పరిశీలకుడు రెడ్యం



**దువ్వూరు,మార్చి 03 ( ప్రజా జ్యోతి)** రాయలసీమ ఎత్తిపోతల పథకం వైఎస్ఆర్సిపి చీఫ్, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మానస పుత్రిక అని, తెలుగు గంగ, గాలేరు–నగరి, ఎస్ ఆర్ బిసి ఆయకట్టు రైతాంగం ప్రయోజనాలను పరిరక్షించేందుకు రాయలసీమ నెల్లూరు జిల్లాల దాహార్తిని తీర్చేందుకు వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో వైఎస్ జగన్ తలపెట్టిన రాయలసీమ వరప్రసాదశీ రాయలసీమ ఎత్తిపోతల అని వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి, కమలాపురం నియోజకవర్గ పరిశీలకుడు రెద్యశీ వెంకటసుబ్బారెడ్డి కొనియాడారు. దువ్వూరు మండలం, గుడిపాడు గ్రామంలోని వైఎస్ఆర్సిపి మండల నేత, మాజీ సర్పంచ్ తుమ్మల వెంకట కొండారెడ్డి స్వగృహంలో మంగళవారం సాయంత్రం రెద్యశీ విలేఖలతో మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం కృష్ణా బోర్డు అనుమతి లేకుండా, దిగువన నీటి అవసరాలు లేకున్నప్పటికీ శ్రీశైలం జలాశయం నుండి నీటిని ఎడాపెడా తరలిస్తూ.... ఎగువ నుంచి వరద ప్రారంభం కాగానే జూరాల, శ్రీశైలం నుంచి 800 అడగుల స్థాయి నుంచి రోజుకు 8 టీఎంసీల నీటిని తెలంగాణకు తరలిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. శ్రీశైలం ప్రాజెక్టులో 841 అడుగులకు నీరు చేరుకోవడంలో తీవ్ర జాప్యం జరుగుతోందని, శ్రీశైలంలో నీటిమట్టం 841 అడుగులకు చేరుకోకపోవడంతో.... నీటి కేటాయింపులు ఉన్నప్పటికి పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా రాయలసీమ, నెల్లూరు జిల్లాలకు సాగునీరు, చెన్నైకి త్రాగునీరు అందించలేని దుస్థితి నెలకొందని ఆయన ఆందోళన చెందారు. ఈ పరిస్థితుల్లో తెలుగం గ ,గాలేరు–నగరి, ఎస్ ర్ బిసి ఆయకట్టు రైతాంగ ప్రయోజనాలు పరిరక్షించేందుకు,శ్రీశైల జలాశయంలో 800 అడుగుల నుంచి రోజుకు 3 టి.ఎంసిల నీటిని పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా దిగువ కాలువలోకి ఎత్తిపోసేలా, రాయలసీమ రైతాంగాన్ని పరిరక్షించేందుకు వైయస్ జగన్ దృఢ సంకల్పంతో రాయలసీమ ఎత్తిపోతలపనులను చేపట్టారని ఆయన ప్రశంసించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కుదిరిన చీకటి ఒప్పందంలో రాయలసీమ ఎత్తిపోతలను చంద్రబాబు ఆపి వేయించిన విషయం తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా బట్ట బయలు అయిందన్నారు. శ్రీశైల జలాశయంలో 800 అడుగుల నుంచి రాయలసీమ ఎత్తిపోతల ద్వారా రోజుకు 3 టీ.ఎంసీల నీటిని పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా దిగువకు ఎత్తిపోయడం ద్వారా తెలుగు గంగ ప్రాజెక్టు కింద వెలుగోడు,బ్రహ్మం సాగర్, సోమశిల, కండలేరు రిజర్వాయర్లు, ఎస్ ఆర్ బీసీ క్రింది గోరుకల్లు, అవుకు రిజర్వాయర్లు, గాలేరు నగరి క్రింద గండికోట, పైడిపాలెం, వామి కొండ, సర్వరాయ సాగర్ లను, గండికోట, సిబిఆర్ ఎత్తిపోతల ద్వారా చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లను సకాలంలో నింపి ఖరీఫ్ తో పాటు రబి పంటలకు నీళ్లు అందించాలని వైయస్ జగన్ సంకల్పశీ సాకారం అయితే వైయస్ జగన్ రాయలసీమ ప్రజల,రైతాంగశీ గుండెల్లో శాశ్వతంగా నిలిచి పోతారని స్పష్టంగా తెలిసిన చంద్రబాబు రాయలసీమ ఎత్తిపోతలను ఆపంచేందుకు రేవంత్ తో కుమ్మకై ఆపించారని ఇది మహా కుట్ర అని ఆయన విశదీకరించారు. రాయలసీమ ప్రాణప్రదమైన సీమ ఎత్తిపోతలను సాధించేందుకు వైయస్ జగన్ ఆధ్వర్యంలో వివిధ పార్టీలను, ప్రజా సంఘాలను, రైతు సంఘాలను, రైతాంగాన్ని, ప్రజలను కలుపుకొని మహోద్యమాన్ని నిర్వహిస్తామని,ఎత్తిపోతలను సాధించి తీరుతామని, దీనికోసం ఏ త్యాగానికైనా సిద్ధమని రెద్యశీ హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో వైఎస్ఆర్సిపి నేత, దువ్వూరు సింగల్ విండో మాజీ అధ్యక్షుడు తుమ్మల మస్తాన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నేతలు ఎర్రగుంట్ల నాగమోహన్ రెడ్డి, కమ్మర సుబ్బ నాచారి పాల్గొన్నారు .

# కడప జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు



**మార్చి మూడు డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పీ.ఎస్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు విస్తృత అవగాహన కార్యక్రమాలు. ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి. క్రమశిక్షణతో అత్యున్నత స్థాయికి ఎదగాలి. సి.కె దిన్నె ఎస్.ఐ శ్రీనివాసుల రెడ్డి. కడప జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పీ.ఎస్ ఆదేశాలమేరకు జిల్లా లోని విద్యార్థులు మంచి పౌరులుగా ఎదిగేలా పోలీస్ అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం కడప సి.కె దిన్నె పరిధిలోని. శ్రీ చైతన్య స్కూల్లో సి.కె దిన్నె ఎస్.ఐ శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థుల కు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థి దశ నుండే క్రమశిక్షణతో అత్యున్నత స్థాయికి ఎదిగేలా భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సి.కె దిన్నె ఎస్.ఐ శ్రీనివాసుల రెడ్డి విద్యార్థుల కు సూచించారు. విద్యార్థి దశ నుండే సమాజం పట్ల బాధ్యతాయుతంగా ఉంటూ మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. బాగా చదువుకుని సమాజానికి, దేశానికి సేవ చేయాలని ఎస్.ఐ సూచించారు. తల్లిదండ్రుల ఆశల్ని, ఆశయాలను నెరవేర్చేలా మీ వంతు కృషి చేసి విజయం సాధించాలని ఆకాంక్షించారు. దేశ భవిష్యత్తు విద్యార్థులపై, యువతపై ఆధారపడి ఉంటుందనే విషయాన్ని గుర్తుంచుకుని నడుచుకోవాలని సి.కె దిన్నె ఎస్.ఐ శ్రీనివాసుల రెడ్డి సూచించారు.అవగాహన కార్యక్రమం లో పోక్సో యాక్టు, పిల్లల భద్రత, బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, డయల్ –112, రహదారి భద్రత, గుడ్ టచ్ ఊ బ్యాడ్ టచ్, సోషల్ మీడియా, సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను సి.కె దిన్నె మహిళా పోలీస్ సిబ్బంది తెలియజేశారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం- దివ్యాంగుల సంఘం



**ఎమ్మిగనూరు మార్చ్ 03(ప్రజా జ్యోతి ):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల కోసం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యానికి కృతజ్ఞతగా ఎమ్మిగనూరు లో కూటమి పార్టీ నాయకులు మరియు దివ్యాంగులు కలిసి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్ మరియు మంత్రి నారా లోకేష్ గారి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.ఈ పథకం ద్వారా దివ్యాంగుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని అమలు చేసిన ఈ ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా రాష్ట్రంలోని వేలాది మంది దివ్యాంగులకు ఆర్థిక భారం తగ్గి, విద్య, ఉపాధి, వైద్య సేవలకు సులభంగా చేరుకునే అవకాశం కలుగుతోంది. ప్రతి నెల ప్రయాణ ఖర్చులపై గణనీయమైన ఆదా కలిగి వారి జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుర్నీ కార్పొరేషన్ ఛైర్మన్, టీడీపీ ఎమ్మిగనూరు పట్టణ కమిటీ సభ్యులు, రాష్ట్ర వికలాంగుల ఫోరం అధ్యక్షులు, జనసేన, బీజేపీ నాయకులు, కోఆపరేటివ్ టౌన్ బ్యాంక్ వైస్ ఛైర్మన్, రాష్ట్ర డి ఈ ఫ్ అధ్యక్షులు, దివ్యాంగులు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## గోటూరు సమీపంలో వరుస ప్రమాదాలు ఇద్దరు యువకులకు గాయాలు!

రోడ్ రోలర్ – ట్రాక్టర్ ఢీకొనడం, అనంతరం కారు – బైక్ ప్రమాదం.



**మార్చి మూడు డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :**వల్లూరు మండల పరిధిలో కడప, తాడిపత్రి జాతీయ రహదారిపై గోటూరు పెట్రోల్ బంక్ సమీపంలో మంగళవారం సాయంత్రం వేర్వేరు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి.. ఈ ఘటనల్లో ద్విచక్ర వాహనంలో ప్రయాణిస్తున్న ఇద్దరు యువకులు గాయపడ్డారు, స్థానికుల సమాచారం మేరకు సాయంత్రం సుమారు 4 గంటల సమయంలో ఎర్రగుంట్ల వైపు నుంచి కడప దిశగా ఒక రోడ్ రోలర్ వెళ్తోంది, దాని వెనుక ఒక బస్సు, ఆ బస్సు వెనుక రాళ్ల లోడుతో ట్రాక్టర్ ప్రయాణిస్తున్నాయి, ఈ క్రమంలో బస్సు రోడ్ రోలర్‌ను దాటుకుని ముందుకు వెళ్లింది, అనంతరం రాళ్లతో వెళున్న ట్రాక్టర్ రోడ్ రోలర్‌ను ఢీకొట్టింది, దీంతో ట్రాక్టర్ ముందుభాగం దెబ్బతినగా, రోడ్ రోలర్ రహదారి పక్కకు జారిపోయింది. ఈ ఘటనతో కొంతసేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అదే ప్రాంతంలో సాయంత్రం 6 గంటల తర్వాత మరో ప్రమాదం చోటుచేసుకుంది, ఎర్రగుంట్ల మండలం నిర్జీ గ్రామానికి చెందిన కొంతమంది యువకులు కడపలో జరిగిన ఎంగేజ్‌మెంట్ కార్యక్రమానికి హాజరై తిరిగి వస్తున్నారు. ఇదే సమయంలో కడప నుంచి ఎర్రగుంట్ల వైపు వెళ్తున్న ఒక కారు, అదే దిశగా వెళ్తున్న ద్విచక్ర వాహనం వెనుక వైపు నుంచి కారుకి తగిలిందని సమాచారం. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు యువకులకు గాయాలయ్యాయి, గాయపడిన వారిని స్థానికులు, వారి స్నేహితుల సహాయంతో 108 అంబులెన్స్ ద్వారా కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించారు, ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితిపై పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. ఈ ప్రమాదానికి కారు డ్రైవర్ తప్పా లేదా ద్విచక్ర వాహనదారుడి నిర్లక్ష్యమే కారణమా అన్నది ఇంకా స్పష్టత రాలేదు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా వాహనాలను పక్కకు తొలగించి పరిస్థితిని చక్కదిద్దారు, ప్రమాదాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఆరోగ్య పరిరక్షణ కోసం తడి చెత్త పొడి చెత్తను వేరు చేయాలి



**బద్వేల్ స్టాప్ రిపోర్టర్ మార్చి 3,( ప్రజా జ్యోతి) :** స్వచ్ఛ సర్వేక్షన్ 2026 లో భాగంగా మునిసిపల్ కమీషనర్ వాకమల్ల వెంకట నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం బద్వేల్ పట్టణం లోని పలు వార్డులలో శానిటరీ ఇన్స్పెక్టర్,వార్డు శానిటేషన్ ఢ ఎన్విరాన్మెంట్ సెక్రటరీలు ప్రజలు ఆరోగ్య పరిరక్షణ కోసం తీసుకోవలసిన జాగ్రత్త లు గురించి వివరించారు.డస్ట్ బిన్నుల నిర్వహణలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించి పర్యావరణ, ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా ఇళ్లలోనే వేరుచేసి మున్సిపాలిటీ చెత్త బండ్లు వచ్చినప్పుడు అందజేయాలన్నారు.ఈ కార్యక్రమం లో శానిటేషన్ మేస్త్రీలు, పబ్లిక్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## పబ్లిక్ టాయిలెట్ లు - పరిశుభ్రత పై అవగాహన




**బద్వేల్ స్టాప్ రిపోర్టర్ మార్చి 3 ( ప్రజా జ్యోతి) :** స్వచ్ఛ సర్వేక్షన్ 2026 లో భాగంగా మునిసిపల్ కమీషనర్ వాకమల్ల వెంకట నరసింహారెడ్డి ఆదేశాల మేరకు బద్వేల్ లో సి.టి.యు ల రూపాంతరం – చెత్త రహిత పబ్లిక్ టాయిలెట్ లలో భాగంగా శానిటరీ ఇన్స్పెక్టర్, వార్డు శానిటేషన్ ఢ ఎన్విరాన్మెంట్ సెక్రటరీలు ప్రజలకు అవగాహనా కల్పించారు.పరిసరాల పరిశుభ్రత ప్రజలందరి బాధ్యత అని సూచించారు. ఈ కార్యక్రమం లో శానిటేషన్ మేస్త్రీలు, తదితరులు పాల్గొన్నారు.

## 'రోడ్డు భద్రత'పై వాహనదారులకు అవగాహన కార్యక్రమం

--- సి.కె. దిన్నె సి.ఐ బాల మద్దిలేటి




**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి శ్రీరామ్ :** కడప సి.కె. దిన్నె మండలంలోని ఊటుకూరు సర్కిల్ వద్ద మంగళవారం సాయంత్రం 'రోడ్డు భద్రత' అంశంపై వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బాల మద్దిలేటి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా సి.ఐ బాల మద్దిలేటి మాట్లాడుతూ.... వాహనదారులు తప్పని సరిగా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని సూచించారు. కార్లు నడిపే వారు సీట్ బెల్ట్ ధరించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. మైనర్‌లకు తల్లిదండ్రులుబ వాహనాలు ఇవ్వకూడదని, మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలిస్తామని హెచ్చరించారు. అలాగే, కంపెనీ ఫిట్టెడ్ సైలెన్సర్లు కాకుండా అధిక శబ్దం వచ్చే ఇతర సైలెన్సర్లు అమర్చుకుని ధ్వని కాలుష్యం కలిగించే ద్విచక్ర వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. యువత ఓవర్ స్పీడ్, ర్యాష్ మరియు నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాల బారిన పడుతున్నారని, డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ ఉపయోగించడం అత్యంత ప్రమాదకరమని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.రోడ్డు ప్రమాదాల వల్ల ఒక కుటుంబం ఆర్థికంగా, మానసికంగా తీవ్రంగా నష్టపోతుందని, కుటుంబ పెద్దకు తీవ్ర గాయాలు జరిగితే కుటుంబ సభ్యులు అనుభవించే మనోవేదన మాటల్లో చెప్పలేనిదని అన్నారు. ఇలాంటి దుస్థితి ఎవరికీ రాకుండా ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా రోడ్డు ప్రమాదాల నియంత్రణకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

## నేడు కృష్ణంపల్లె తిరునాళ

**దువ్వూరు, మార్చి 03 ( ప్రజా జ్యోతి ):** ఆయన ఓ గొప్ప తపస్వి. నాడు కరువు రక్కసి కోరల్లో చిక్కుకొని విలవిల్లాడుతున్న ఈ ప్రాంత ప్రజల కోసం సురగంగను కురిపించిన గొప్ప సాధ్వి, ఆయన మతాలకతీతంగా ప్రజలకు ఆరాధ్యుడయ్యాడు. ఆయనే దువ్వూరు మండలంలోని కృష్ణంపల్లెలో గ్రామంలో వెలసిన హజరత్ జమాల్ వలి స్వామి. ఆయనను జమాలయ్య స్వామిగా కూడా పిలుచుకుంటారు. జమాల్ వలి స్వామి 143వ ఉరుసు మహోత్సవం నేడు ఘనంగా జరగనుంది.నేడు బుధవారం ఉరుసు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.. ఉమ్మడి కడప జిల్లాతో పాటు నంద్యాల, కర్నూలు, అనంతపురం జిల్లాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తారు. జమాలయ్య స్వామిని దర్శించుకుంటే కష్టాలన్నీ తొలగిపోతాయని భక్తుల విశ్వాసం. కోర్కెలు, కష్టాలు తీరిన భక్తులు తమ బిడ్డలకు స్వామి పేరు పెట్టుకోవడం అనవాయితీగా వస్తోంది.

**జమాలయ్య మహిమలు :** 1876 సంవత్సరం చరిత్రలో పెనువిషాదం మిగిల్చిన సంవత్సరం. ఆ ఏడు వర్షాలు లేక ఈ ప్రాంతంలో మ్ భయంకర కరువు వచ్చింది. పంటలు ఎక్కడా పండడం లేదు. బావులు, చెరువులు, నదులు ఎండిపోవడంతో తాగునీటికి కరువైన పరిస్థితులు నెలకొన్నాయి. తిన దానికి తిండిలేక ఆకలిబాధతో జిల్లాలో వేలాది మంది. జై మరణించారు. కలరా, మశూచి, జ్వరాలు, పేగు సంబంధిత సమస్యలు, ఇతర కారణాల వల్ల వేలాది మంది మృత్యువాత పడ్డారు. మానవ ప్రయత్నాలన్నీ విఫలమైనప్పుడు దేవుని వైపు చూడటం సహజం. పుష్పగిరితో పాటు పలు ప్రముఖ ఆలయాల్లో ప్రభుత్వమే వరుణ యాగాలు జరిపించింది.





**స్వామి దీక్షతో కరుణించిన వరుణుడు :** ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో నంద్యాలకు చెందిన జమాల్వలి స్వామి రాజుపాళెం మండంలోని వెలవలి గ్రామానికి వచ్చారు. దువ్వూరు మండలం కృష్ణంపల్లె గ్రామానికి చెందిన నాగిరెడ్డి ఎడ్లబండి కట్టుకొని పని మీద వెలవలికి వెళ్లగా జమాల్వలి స్వామి ఆయన వెంట గ్రామానికి వచ్చారు. కరువు కాలంలో ప్రజల దయనీయ స్థితిని చూసి స్వామి చలించిపోయారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ఏటి ఒడ్డున కూర్చొని స్వామి వారు కఠోర తపోదీక్ష చేపట్టారు. ఎట్టలకేలకు జమాలయ్య స్వామి తపము ఫలించింది. భారీ వర్షాలతో కుందూ నదిలో పరద ప్రవాహం పోటెత్తింది. చెరువులు, కుంటలు, బావులు పొంగి పొర్లడంతో ప్రజలు ఆనందపరవశులయ్యారు. స్వామి తపోదీక్ష వల్లనే వర్షాలు కురిశాయని ప్రజలు విశ్వసించారు. అప్పటి నుంచి కులమతాలకు అతీతంగా ఆయనను ప్రజలు ఆరాధించసాగారు. 1883లో జమాలయ్య స్వామి తనువు చాలించారు. కృష్ణంపల్లె గ్రామంలోని వెన్నపూస ఎరికలరెడ్డి, నాగిరెడ్డి సోదరులకు చెందిన బావి, మామిడితోట ప్రదేశంలో సయ్యద్ జమాల్వలి స్వామి దర్గా నిర్మాణం చేపట్టారు. నేటికి ఈ వంశీయులే దర్గా ధర్మకర్తలుగా వ్యవహరిస్తున్నారు. దువ్వూరు మండల పరిధిలోని చిత్తూరు– కర్నూలు జాతీయ రహదారి పక్కన కానగూడూరు గ్రామానికి తూర్పున 2 కిలోమీటర్ల దూరంలో దర్గా ఉంది.

**బండలాగుడు పోటీలు :** తిరునాల సందర్భంగా బుధవారం ఉదయం బండ లాగుడు పోటీలు నిర్వహించనున్నారు. గెలుపొందిన వృషభరాజములకు మొదటి బహుమతిగా రూ. 80,000, రెండవ బహుమతి రూ.20,000, మూడు బహుమతి రూ.10,000, నాలుగవ బహుమతి కింద రూ.5వేలు, ఐదో బహుమతి రూ.2,500 అందజేయనున్నట్లు నిర్వాహకులు వెన్నపూస పుల్లారెడ్డి, చిన్న పుల్లారెడ్డిలు తెలిపారు. అలాగే నేడు రాత్రి కృష్ణంపల్లె కళాకారులచే సత్యహరిశ్చంద్ర పౌరాణిక నాటకాన్ని ప్రదర్శిస్తారు. తిరునాల సందర్భంగా రెండు రోజుల పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. తిరునాలకు పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉండటంతో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ ధనుంజయుడు తెలిపారు.

## బాణాసంచా దుకాణాలు, గోదాములపై ఆకస్మిక తనిఖీలు

అగ్ని భద్రతా నిబంధనలు కచ్చితంగా పాటించాలి -- జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్



**గుంటూరు మార్చి 03 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** పండుగల నేపథ్యంలో అగ్ని ప్రమాదాలను నివారించేందుకు గుంటూరు జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. గుంటూరు జిల్లా పరిధిలోని బాణాసంచా దుకాణాలు, నిల్వ గోదాములు మరియు రిటైల్ విక్రయ కేంద్రాలపై మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాల మేరకు అన్ని పోలీస్ స్టేషన్ల సీఐలు, ఎస్ఐలు తమ తమ పరిధిలో ఈ తనిఖీలు చేపట్టారు. అగ్ని భద్రతా ప్రమాణాలు, చట్టబద్ధ అనుమతులు, గరిష్ట నిల్వ పరిమితులు, భద్రతా ఏర్పాట్లను అధికారులు సవివరంగా పరిశీలించారు. నిబంధనలు ఉల్లంఘించినట్లయితే సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని యజమానులను హెచ్చరించారు.అగ్నిమాపక శాఖ అనుమతులు తప్పనిసరిగా ఉండాలని, చెల్లుబాటు అయ్యే లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహించరాదని స్పష్టం చేశారు. ఫైర్ సేఫ్టీ కి సంబంధించిన అన్ని వసతులు (ఏబీసీ /సి ఓ 2) సరిపడిన సంఖ్యలో ఏర్పాటు చేసి, అవి సక్రమంగా పనిచేసే స్థితిలో ఉండేలా నిర్వహించాలని సూచించారు. ఇసుక బస్తాలు, నీటి డ్రమ్‌లు వంటి అత్యవసర అగ్నిమాపక సామగ్రి సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.విద్యుత్ వైరింగ్ ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని, ఓవర్‌లోడింగ్‌కు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ధూమపానం పూర్తిగా నిషేధమని, "నో స్మోకింగ్" బోర్డులు స్పష్టంగా ప్రదర్శించాలన్నారు. అత్యవసర బయటకు వెళ్లే మార్గాలను ఖాళీగా ఉంచడం, సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ, సిబ్బందికి అగ్ని ప్రమాద సమయంలో తీసుకోవాల్సిన చర్యలపై శిక్షణ ఇవ్వడం వంటి అంశాలను కూడా తనిఖీలలో ప్రాధాన్యతగా పరిశీలించారు.నివాస ప్రాంతాల్లో బాణాసంచా నిల్వ చేయరాదని, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం మాత్రమే నిల్వ చేయాలని అధికారులు స్పష్టం చేశారు. అగ్ని ప్రమాదం సంభవించిన వెంటనే 101 లేదా 112 నంబర్లకు సమాచారం అందించాలని సూచించారు.ప్రజల ప్రాణ, ఆస్తి భద్రత దృష్ట్యా అన్ని బాణాసంచా వ్యాపారులు అగ్ని భద్రతా నిబంధనలు కచ్చితంగా పాటించాలని గుంటూరు జిల్లా పోలీసులు విజ్ఞప్తి

## రమణీయం... రతి మన్మధుడు కామన్న ఊరేగింపు వేడుకలు

ఆకట్టుకున్న పలు సాంస్కృతిక కార్యక్రమాలు



**హోళగుంద, మార్చ్ 3, ప్రజా జ్యోతి న్యూస్** – మండల కేంద్రం హొళగుందలో స్థానిక శ్రీ ఉరవకొండ మహాస్వాముల మఠం వద్ద ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా కామన్నా పర్వదిన వేడుకలలో భాగంగా వారం రోజులు పాటు నిర్వహించుకునే రతి మన్మధుని వేడుకలు మంగళవారం రాత్రి ఊరేగింపు కార్యక్రమం వైభవంగా జరిగింది. ఊరేగింపు కార్యక్రమంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు మజ్జిగ బండి, ఏనుగు, ఒశీటే, బయలు నాటక ప్రదర్శన, చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని ఆలూరు సీఐ రవిశంకర్ రెడ్డి, ఎస్ఐ దిలీప్ కుమార్,మాజీ సర్పంచ్ రాజా పంపన్న గౌడ, గ్రామపంచాయతీ అభివృద్ధి అధికారి రాజశేఖర్,సర్పంచ్ తనయుడు పంపాపతి ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపు కార్యక్రమాలను ప్రారంభించారు.అనంతరం అత్యంత శోభాయమానంగా అలంకరించిన ఏనుగు పై కామన్న విగ్రహాన్ని ఉంచి మేళా తాళలతో డప్పు వాయిద్యాలతో గ్రామ పురవిధుల్లో ఊరేగింపును ప్రారంభించారు.ఇందులో భాగంగా అక్కడి పెద్దలు, యువకులు ప్రదర్శించిన మజ్జిగ బండి,బయలు నాటకం,చిన్నారుల వివిధ వేశభూషణలు ప్రేక్షకులకు ఎంతగానో ఆకట్టుకున్నాయి.అలాగే అర్ధరాత్రి ఉరవకొండ స్వామీ మఠం వద్దకు చేరుకొని కామన్న దహనం చేశారు.ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి కార్యక్రమాలు జరపడం వల్ల గ్రామంలో సుభిక్షంగా వర్షాలు కురిసి,పంటలు పుష్కలంగా పండుతాయని, గ్రామం సస్యశ్యామలంగా కళకళలాడుతూ ఉంటుందని ఉత్సవాలు నిర్వహించుకునే వారు అంటున్నారు.అదేవిధంగా ఈ కార్యక్రమం ప్రతి సంవత్సరం రైతన్నలు తమ పంటలు చేతికందిన తర్వాత యువకులు,పెద్దలు కలిసి కట్టుగా ఏకమై ఆనందోత్సాహాలతో ఈ ఉత్సవాలు జరుపుకుంటున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చదువు ఒక్కటే మీ తలరాతలతో పాటు మీ పిల్లల జీవితలను కూడా మార్చే ఒకే ఒక్క ఆయుధం

సి ఐ క్రాంతికుమార్

**( ప్రజాజ్యోతి / చింతలపూడి ) :** ఏలూరు జిల్లా చింతలపూడి మండలం డా బి ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల వద్ద, చింతలపూడి నియోజకవర్గం ఎమ్మెల్యే మిషన్ హోప్ స్వచ్ఛంద సంస్థ ఆదర్శంగా తీసుకోని దాత కొండ్రు దేవా సహకారంతో 10 వ తరగతి విద్యార్థులకు ఫాడ్స్ పెన్స్ అందజేసేరు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లితండ్రులు కష్టాలు అర్థం చేసుకొని, చదువు కోవాలి,చదువు కుంటే మంచి భవిష్యత్తులో మంచి ఉన్నత స్థాయికీ ఎదగవచ్చు, సొసైటీలో మంచి పేరు హోదా చదువు ద్వారానే సాధ్యం అవుతుంది, ప్రేమ, చెడు వ్యసనాలకు దూరంగా ఉండండి. తప్పుడు దారుల వైపు వెళ్ళవద్దు, 10 వ



తరగతి పరీక్షలు బాగా రాయాలని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలి,పరీక్షలు రాసేటప్పుడు కంగారు పడవద్దని, ముందుగా బాగా వచ్చిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలని కోరారు,టీడీపీ మాజీ మండల సెక్రటరీ కోండ్రు దేవ మాట్లాడుతూ ఎమ్మెల్యే రోషన్ కుమార్ గారి చొరవ తో ప్రభుత్వం నుండి 70 లక్షల రూపాయల నిధులు మంజూరు అయినాయని, అంబేద్కర్ గురుకుల విద్యార్థులకు త్వరలోనే అధునాతన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయి, విద్యార్థులు కూడా కష్టపడి చదివి నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు,మీరు ఉన్నత స్థాయికీ వెళ్లినా తరువాత ఇతరులు సేవ చేసే గుణం ఉండాలని కోరారు.ఇదే పాఠశాలలో చదువుకున్నాను అని తెలిపారు.మంచి ర్యాంక ులు సాధించి, పాఠశాలకు చింతలపూడి నియోజకవర్గం ఎమ్మెల్యేకీ మంచి పేరు తీసుకురావాలి,ఈ కార్య క్రమంలో ప్రిన్సిపాల్ గెల్లా విజయ్, స్కూల్ చైర్మన్ నందిపాం వెంకన్న , నందిపాం నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి నాయకుల అరెస్టులను నిరసిస్తూ బద్వేల్లో నిరసన

**బద్వేల్ స్టాప్ రిపోర్టర్ మార్చి 3 (ప్రజా జ్యోతి) :** మంగళవారం నాడు ఆంధ్రప్రదేశ్ అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) బద్వేల్ ప్రాజెక్ట్ కమిటీ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అంగన్వాడీ వర్కర్లకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని శాంతియుతంగా విజయవాడ ధర్నా చౌక్ లో ధర్నా నిర్వహిస్తున్న అంగన్వాడి నాయకులను అక్రమ అరెస్టులను ఖండిస్తూ స్థానిక సిఐటియు కార్యాలయం నుండి అంబేద్కర్ సర్కిల్ వద్దకు ప్రదర్శనగా వెళ్లి తమ నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడి యూనియన్ బద్వేల్ ప్రాజెక్ట్ గౌరవాధ్యక్షులు కోడూరు సుభాషిని, సిఐటియు జిల్లా కార్యదర్శి కె. నాగేంద్రబాబులు సంయుక్తంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అంగన్వాడీ వర్కర్లకు వేతనాలు పెంచుతామని అంగన్వాడీల సమస్యలన్నిటిని పరిష్కరిస్తామని హామీలు ఇచ్చి నేడు అధికారంలోకి వచ్చి 20 నెలలు దాటిన అంగన్వాడీల జీతాలు పెంచకపోవడం తదితర సమస్యలు పరిష్కరించకపోవడంతో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా విజయవాడ అలంకార్ సెంటర్ లోని ధర్నా




చౌక్ వద్ద శాంతియుతంగా ధర్నా నిర్వహించి తమ సమస్యలు పరిష్కారం కై పోరాటం చేస్తున్న అంగన్వాడీ వర్కర్లు నాయకులపై తెల్లవారుజామున నిద్ర మత్తులో ఉన్న వారిపై దాడి చేసి ధర్నా శిబిరాలను కూల్చి నిర్దాక్షిణ్యంగా బలవంతంగా ఈడ్చుకెళ్ళి అక్రమ అరెస్టులు చేయడం మహిళా కార్మికుల్ని గాయాలపాలు చేయడం ఈ కూటమి ప్రభుత్వ పెద్దలకు తగదని హితవు పలిపారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం అంగన్వాడీ వర్కర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలకు పెంచాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని, మినీ సెంటర్ ను మెయిన్ సెంటర్లుగా మార్పు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలని తదితర న్యాయమైన సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో రానున్న కాలంలో మరో సమ్మె పోరాటం తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ కె.శ్రీనివాసులు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్, జిల్లా కార్యదర్శి కె.సుధాకర్, బద్వేలు మండల అధ్యక్షులు యస్. దేవానందం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు డి.వెంకటేష్, మున్సిపల్ యూనియన్ పట్టణ నాయకులు కె.శివకుమార్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం.చిన్ని, పట్టణ అధ్యక్షులు యస్.కె.మస్తాన్ షరీఫ్, చేతి వృత్తుదారుల సంఘం పట్టణ కార్యదర్శి జి.నాగార్జున, కెవిపిఎస్ పట్టణ అధ్యక్షులు ఎస్.రాయప్ప, ఎన్ పి ఆర్ డి నాయకులు మూరా ప్రసాద్, అంగన్వాడీ యూనియన్ పట్టణ నాయకులు సుజాత, విజయమ్మ,లీలావతి, అనురాధ శ్రీదేవి, దివ్య లత, అరుణకుమారి, శేషమ్మ, రాజమ్మ, వసంతమ్మ, ప్రవీణ, లక్ష్మీ నరసమ్మ మరియు అధిక సంఖ్యలో అంగన్వాడీలు పాల్గొన్నారు.

# వంశోద్ధారకుడు వస్తాడనుకుంటే పురిటిలోనే చంపేశారు..

వైద్యుల నిర్లక్ష్యంతో పురిటిలోనే బిడ్డ మృతి

కుటుంబ సభ్యుల నిరసన

సిజేరియన్ చేయమంటే సాధారణ కాన్పు చేస్తామని వైద్యుల నిర్లక్ష్యం

చిన్నారి మృతి తర్వాత డొంకతిరుగుడు మాటలతో తప్పించుకునే ప్రయత్నం

**(ప్రజా జ్యోతి అనంతపురం జిల్లా ప్రతినిధి మార్చి 03) :** నాలుగవ కాన్పులో వంశానికి వంశోద్ధారకుడు వస్తాడు అనుకుంటే ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని కాన్పుల విభాగానికి సంబంధించిన వైద్యులు పురిటిలోనే అప్పుడే పుట్టిన చిన్నారిని చంపేశారని నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలో అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం మండలం బిజెపి కాలనీకి చెందిన దామోదర్ తో పాటు అతని కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదనతో ఆందోళనను వ్యక్తం చేశారు. దామోదర్ తన భార్య లక్ష్మీదేవి ప్రసవం కోసం గత నెల 27వ తేదీన నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స కోసం చేరారు. ప్రతినెల బుక్కరాయసముద్రంలోని ప్రాథమిక వైద్య కేంద్రంలో చికిత్స, పరీక్షలు చేయించుకుంటున్నారు. ఎలాంటి ఇబ్బంది లేదని వారి సూచనల మేరకు పది నెలల పది రోజులు పూర్తవ్వడంతో ప్రసవం కోసం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చేరారు. దీంతో మూడు రోజులు గడిచిన ఎలాంటి నొప్పులకు సంబంధించిన ఆనవాళ్లు లేకపోవడంతో దామోదర్ తన భార్య లక్ష్మీదేవికి సిజేరియన్ ద్వారా ప్రసవం చెయ్యమని అక్కడి వైద్యులకు కాళ్ళ వేళ్ళబడి బతిమాలాడాడు. దీంతో ఈనెల 1వ తేదీన సిజేరియన్ కు అన్నీ సిద్ధం చేశారు. సిజేరియన్ కు సంబంధించి రక్తం అవసరం ఉంటుందని దానిని కూడా ఏర్పాటు చేసుకున్నాడు. అప్పుడే శని దాపురించినట్లు అక్కడి ఒక వైద్యులు సిజేరియన్ వద్దు సాధారణ కాన్పు చేస్తామని హుకుం జారీ చేశాడు. దీంతో




2తేదీ మధ్యాహ్నం 1 గంట నుంచి రాత్రి 1:30 వరకు లేబర్ రూమ్ లో ఉంచారు. తరువాత 2గంటల సమయంలో ఆమె పరిస్థితి విషమించిందని బిడ్డ పురిటిలోనే చనిపోయాడని తమ చేతికి మృతి చెందిన చిన్నారి మృతదేహాన్ని అప్పగించారని కన్నీరు పర్యంతమయ్యాడు. వైద్యులను ప్రశ్నిస్తే ఆమెకు నాలుగవ కాన్పు అని, బిడ్డ ప్రసవం కాకముందే మృతి చెందాడని, గర్భసంచి పూర్తి పలుచగా ఉందని సంబంధంలేని మాటలు చెబుతున్నారని బాధితుడు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. గత ఐదు రోజులు నుంచి పర్యవేక్షణలో ఉన్న సమయంలో ఈ మాటలు ఎందుకు చెప్పలేదని వారిని ప్రశ్నించాడు. కనీసం సమాధానం కూడా చెప్పలేని దౌర్భాగ్యమైన పరిస్థితుల్లో వైద్యుల బృందం ఉందని ఇలాంటి ఆసుపత్రిలో ప్రసవాలు చేయలేని పరిస్థితి నెలకొని ఉంటే చోద్యం చూస్తున్నారా అంటూ ప్రశ్నించాడు. తనకు న్యాయం చేయాలని వేలకు వేలు ఖర్చు పెట్టుకుని ఎంతో జాగ్రత్తగా తన భార్యను చూసుకున్నానని అయితే చివరి క్షణంలో ఇలా పురిటి బిడ్డ మృతదేహం చేతికి అందించారని కన్నీటి పర్యంతమయ్యాడు. అంతేకాకుండా తన భార్య పరిస్థితి కూడా చాలా విషమంగా ఉందని ప్రస్తుతం అత్యవసర వైద్య విభాగంలో చికిత్స చేయించుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశాడు. ఉన్నత వైద్యాధికారులు లేకుండా కేవలం కిందిస్థాయి సిబ్బంది వైద్య పరీక్షలను చేయడం ప్రసవాలు చేయడం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఆనవాయితీగా మారింది అంటూ తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశాడు. పర్యవేక్షించాల్సిన అధికారులు లేకపోవడం ఇష్టానుసారమైన వ్యవహారంతో మహిళలను ప్రసవానికి వచ్చిన వారిని సూటిపోటి మాటలతో తిట్టడం వీరికి అలవాటుగా మారింది అంటూ తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశాడు. దీనికి సంబంధించి వైద్యాధికారులు తమ తప్పిదం ఏమీ లేదంటూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ప్రసవానికి ముందు అన్ని సవ్యంగా ఉన్నాయని చెప్పిన వైద్యాధికారులు మృతి చెందిన తరువాత అనేక వంకలు చెబుతున్నారని దీనికి ఎవరు కారణమంటూ ప్రశ్నించారు.

**ఆసుపత్రిలో బైఠాయించి నిరసన....** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వద్ద మంగళవారం ఉదయం బుక్కరాయసముద్రం మండలంలోని బిజెపి కాలనీకి చెందిన దామోదర్ తన కుటుంబ సభ్యులతో కలిసి నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నిరసన కార్యక్రమాన్ని వ్యక్తం చేశాడు. మృతి చెందిన చిన్నారి మృతదేహంతో సూపర్ఇంటెండెంట్ కార్యాలయం వద్ద కూడా నిరసనను తెలిపాడు. కానీ వారు ఎలాంటి సమాధానం చెప్పకుండా గంటల తరబడి అతనిని నిరీక్షించేందుకు వదిలేశారు. ఆసుపత్రి ప్రాంగణంలో జరుగుతున్న దౌర్భాగ్యమైన వ్యవహారంతో ఇలాంటి మృత్యు ఘోరాలు రోజురోజుకు పెరుగుతున్నాయని తీవ్ర ఆందోళనను వ్యక్తం చేశారు. తమ బిడ్డను తమకు తెచ్చివ్వండి అంటూ వారు కన్నీటి పర్యంతమవుతుంటే అక్కడ ఉన్న వారి ఓదార్పు కూడా వారికి ఏమాత్రం సహాయం చేయలేకపోయింది. ప్రస్తుతం అత్యవసర వైద్య విభాగంలో చికిత్స పొందుతున్న లక్ష్మీదేవికి విషయం తెలియదని ఆమె మరింతగా తల్లడిల్లుతుందని వారు కన్నీటి పర్యంతమయ్యారు. దీంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఎలాంటి అవాంఛర సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు.

# రాయచోటి నియోజకవర్గ పరిధిలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులను తొలగించాలి

సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు

**రాయచోటి మార్చి 03 ప్రజా జ్యోతి :** రాయచోటి నియోజకవర్గ వ్యాప్తంగా అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులను తొలగించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్ది గార్ల శ్రీనివాసులు, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మద్రి సుమిత్ర అన్నారు, మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూగ్రామాలు, వాడలు, పల్లెల్లో అనుమతి లేకుండా నడుస్తున్న బెల్ట్ షాపుల వల్ల మహిళలు, యువత, కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారు. కుటుంబ ఆర్థిక స్థితి దెబ్బతిం టోంది. సామాజిక శాంతి భద్రతలకు భంగం కలుగుతోంది. ప్రభుత్వానికి ఆదాయం పేరుతో కొన్ని వైన్స్ షాపులకు




అనుమతి ఉన్నా, వాటి పేరుతో అనధికారికంగా బెల్ట్ షాపులు విస్తరిస్తున్నాయి.రాయచోటి పట్టణంతో పాటు లక్కిరెడ్డిపల్లి, చిన్నమండెం, గాలివీడు, రామాపురం, తదితర మండలాల్లో బెల్ట్ షాపులు విపరీతంగా పెరిగిపోయాయి. ఇది చట్ట విరుద్ధమైన చర్య. స్థానిక అధికార యంత్రాంగం నిర్లక్ష్యం వహించ డం ఆందోళనకరం.అందువల్ల నియోజకవర్గం లో ఉన్న అన్ని అక్రమ బెల్ట్ షాపులను గుర్తించి వెంటనే మూసివేయాలి.వాటిని ప్రోత్సహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. సాక్షాత్తు జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదు చేసిన సమస్య పరిష్కారం కాలేదు అన్నారు.మహిళల భద్రత, యువత భవిష్యత్తు దృష్ట్యా ప్రత్యేక దాడులు నిర్వహించాలి.ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోకపోతే సిపిఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు, ధర్నాలు చేపడతామని హెచ్చరించారు,

# కెవికెలో పశువుల వేలం

ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కె రాఘవేంద్ర చౌదరి



**ఎమ్మిగనూరు (ప్రజా జ్యోతి ) మార్చి 03:** కృషి విజ్ఞాన కేంద్రం బనవాసి నందు బుధవారం ఉదయం 10:30 గంటలకు పశువుల వేలం నిర్వహించడం జరుగుతుందని ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా కె రాఘవేంద్ర చౌదరి తెలిపారు. ఈ వేలంలో మూడు ఆవులు మరియు ఒక ఎద్దు వేలం వేయడం జరుగుచున్నది. కావున ఆశక్తి కలిగిన రైతులు ఈ వేలం పాటలో పాలుగొన వలసిందిగా కోరుకుంటు న్నాము. ఈ వేలం పాటలో పాల్గొనదల చిన వారు కాషన్ డిపాజిట్ రూ. 15,000/- డిపాజిట్ చేయవలెను. వేలానికి వేయు పశువుల వివరములు 1. ఆవు ట్యాగ్ నెంబర్ (1317) సర్కారీ వారి పాట రూ : 35,000/-

2. ఆవు ట్యాగ్ నెంబర్ (105170113506) సర్కారీ వారి పాట రూ 22,000/-
3. ఆవు ట్యాగ్ నెంబర్ (380046679251) - సర్కారీ వారి పాట రూ : 17,000/-
4. ఎద్దు ట్యాగ్ నెంబర్ (105726481626) సర్కారీ వారి పాట రూ 25,000/-

మరిన్ని వివరాలకు కృషి విజ్ఞాన కేంద్రం వనవాసి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా.కే. రాఘవేంద్ర చౌదరి,పశు విభాగ శాస్త్రవేత్త ఏం.వి. నిరంజన్ రెడ్డి మరియు ఈ క్రింది నెంబర్ 9346045968 ను సంప్రదించగలరు.

# జిళ్ళెళ్ళమూడిలో రాజముద్ర పాస్ పుస్తకాల పంపిణీ



**బాపట్ల మార్చి 3 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల మండలం జిళ్ళెళ్ళమూడి గ్రామంలో రీ-సర్వే ప్రక్రియ పూర్తయిన నేపథ్యంలో అత్యాధునిక భద్రతా ప్రమాణాలతో, రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బాపట్ల శాసనసభ్యుడు వేగేశన నరేంద్ర వర్మ రాజు పాస్ పుస్తకాలను రైతులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రీ-సర్వే ద్వారా భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, ప్రతి రైతుకు తన భూమిపై పూర్తి హక్కులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రభుత్వ అధికారిక ముద్రతో జారీ చేసిన ఈ పాస్ పుస్తకాలు అత్యంత ప్రామాణికమైనవని, వీటి ద్వారా బ్యాంక్ రుణాలు మరియు ప్రభుత్వ పథకాల లబ్ధి పొందడం సులభతరమవుతుందని తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్వహించిన సర్వే వల్ల సరిహద్దు వివాదాలకు తావుండదని స్పష్టం చేశారు.గతంలో భూ రికార్డుల విషయంలో రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రీ-సర్వే పూర్తి చేసిందని తెలిపారు. రెవెన్యూ యంత్రాంగం రైతులకు అందుబాటులో ఉండి, క్షేత్రస్థాయిలో సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ గ్లోరియా, తాసిల్దార్ సలీమా, బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి, జనసేన పార్టీ బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, బాపట్ల మండల పార్టీ అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు గండికోట పోతురాజు, ప్రధాన కార్యదర్శి ఖగ్గా నాగరాజు, స్థానిక రెవెన్యూ అధికారులు, ప్రజా ప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు. జిళ్ళెళ్ళమూడి రైతులు తమ భూములపై స్పష్టత లభించిందని ఆనందం వ్యక్తం చేశారు.

# రిటైర్డ్ పంచాయతీ సెక్రెటరీ బాల రంగయ్య ఆకస్మిక మృతి



**శిరివెళ్ళ మార్చి 03 ప్రజా జ్యోతి న్యూస్ :** శిరివెళ్ల ,మండలంలోని పలు గ్రామాలలో పంచాయతీ కార్యదర్శిగా సేవలందించి రిటైర్డ్ అయిన బాల రంగయ్య మంగళవారం సాయంత్రం ఆకస్మికంగా మృతి చెందారు.గత కొంతకాలంగా లివర్ సంబంధిత అనారోగ్య సమస్యతో బాధపడుతున్న ఆయన , మంగళవారం సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో కన్నుమూశారు.బోయలకుంట్ల , చెన్నూరు , కోటపాడు గ్రామపంచాయతీలలో కార్యదర్శిగా పనిచేసిన బాల రంగయ్య తన విధుల్లో నిబద్ధత , నిజాయితీ , సేవా భావంతో ప్రజల మన్ననలు పొందారు.గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు , ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన విశేష పాత్ర పోషించారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే స్వభావం , సహృదయతతో గ్రామస్తుల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించారు.వృత్తి జీవితంలో ఆయన చూపిన క్రమశిక్షణ , బాధ్యతాయుత వైఖరి సహచర ఉద్యోగులకు ఆదర్శంగా నిలిచింది.ఆయన మరణవార్త తెలిసి మండల పరిధిలోని పలు గ్రామాలలో విషాద వాతావరణం నెలకొంది.

కుటుంబ సభ్యులకు , బంధుమిత్రులకు గ్రామ ప్రజలు, సహచరులు సానుభూతి తెలియజేశారు.బాల రంగయ్య మరణం గ్రామాలకు తీరని లోటుగా భావిస్తున్నామని పలువురు ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ , కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.

# వీడిన సంపూర్ణ చంద్రగ్రహణం

:- శ్రీ పి శ్రీనివాసాచార్యులు




**శిరివెళ్ళ మార్చి 03 ప్రజా జ్యోతి న్యూస్ :** చంద్ర గ్రహణం మధ్యాహ్నం 3.20 గంటలకు ప్రారంభం అయ్యి సాయంత్రం 6.47 గంటల వరకు చంద్రగ్రహణ కాల సమయం పట్టినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అర్చక సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ పి శ్రీనివాసచార్యులు తెలిపారు మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో ఆయన మాట్లాడుతూ పుబ్బ నక్షత్రంలో సింహరాశిలో కేతుగ్రస్త సంపూర్ణ చంద్రగ్రహణం ఇండియాలో గ్రహణ ప్రారంభం సమయంలో కనిపించలేదని. చివరి ఆఖర్లో అద్భుత దృశ్యం అవిశ్రుతమైనట్లు ఆయన తెలియజేశారు. అనంతరం ఆలయాలలో గ్రహణానంతర శుద్ధి కార్యక్రమాలు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు పేర్కొన్నారు.

# అక్రమ సారా తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

35 లీటర్ల సారా – మోటార్ సైకిల్ స్వాధీనం



**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) మార్చి 3::** మోటార్ సైకిల్ పై సారాను అక్రమంగా తరలి స్తుండగా కలుం రాంబాబు అను రంప చోడవరం మండలం, పెనుకులపాడు గ్రామానికి చెందిన అతనిని అదుపులోకి తీసుకున్నట్లు గోకవరం ఎస్సై వి. ఎన్.వి.పవన్ కుమార్ మం గళవారం తెలిపారు. సదరు కలుం రాంబాబు వద్ద నుండి 35 లీటర్ల సారా, హీరో స్ప్లెండర్ ప్లస్ మోటార్ సైకిల్ స్వాధీనం చూసుకుని, కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. రిమాండ్ నిమిత్తం రాంబాబుని కోర్టు నందు హాజరుపరచగా 14 రోజులు రిమాండ్ విధిం చినట్లు ఆయన తెలిపారు.ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్ర మ సారా తయారీ, రవాణా మరియు విక్రయాలు వంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలలో పాల్గొనే అసాంఘిక శక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. ప్రజలు చట్టవిరుద్ధ కార్యకలాపాలపై సమాచారం అందించాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

# మోదకొండమ్మ అమ్మవారి షెడ్డు నిర్మాణానికి కంబాల రెండు లక్షలు విరాళం..



**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) మార్చి 3::** కోరుకొండ మండలం, శ్రీరంగపట్నం గ్రామంలోని శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయం వద్ద శాశ్వత షెడ్డు నిర్మాణానికి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు రెండు లక్షలు రూపాయలు విరాళాన్ని కోరుకొండ గ్రామంలోని రామసేన కార్యాలయం వద్ద సోమవారం రాత్రి కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయం వద్ద శాశ్వత షెడ్డు నిర్మాణానికి 13 లక్షలు రూపాయలు విరాళాన్ని గతంలో ప్రకటించడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా మొదటి విడతగా మూడు లక్షలు రూపాయలు విరాళం అందించమని తెలుపారు. అలాగే సోమవారం రాత్రి మరో రెండు లక్షలు రూపాయలు చెక్ ను కమిటీ సభ్యులకు అందించారు. ఇప్పటి వరకు షెడ్డు నిర్మాణానికి ఐదు లక్షలు రూపాయలు విరాళాన్ని అందించినట్లు వెల్లడించారు ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...

# క్రీడాకారుల్లో ఉత్తేజం.. దాతల ప్రోత్సాహం అద్భుతం!

హాఫ్ సెంచరీ వీరులకు నగదు బహుమతులు అందజేసిన దాసరి ఏసుబాబు, మారపాక శ్రీను






**కూనవరం, మార్చి 03 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా కూనవరం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న 'కూనవరం ప్రీమియర్ లీగ్ (కెపిఎల్) సీజన్–1' ఉత్సాహంగా కొనసాగుతోంది. ఈనెల 19న స్థానిక పోలీస్ స్టేషన్ గ్రౌండ్‌లో ప్రారంభమైన ఈ టోర్నీలో మొత్తం 10 జట్లు తలపడుతున్నాయి. క్రీడాకారుల్లో నూతనోత్సాహాన్ని నింపేందుకు, వారిలోని ప్రతిభను వెలికితీసేందుకు దాతలు ముందుకు రావడం విశేషం.ప్రతిభకు పట్టాభిషేకం..ఏ జట్టు ఆటగాడైనా సరే, హాఫ్ సెంచరీ సాధిస్తే 1,116 రూపాయల నగదు బహుమతి అందజేస్తామని ప్రకటించి క్రీడాకారుల్లో ఆశలు రేకెత్తించారు ప్రముఖ సామాజిక కార్యకర్తలు దాసరి ఏసుబాబు మరియు మారపాక శ్రీను. కేవలం మాటలతో సరిపెట్టకుండా, మైదానంలో పరుగుల వరద పారించిన యువతకు వెనువెంటనే నగదు పురస్కారాలు అందిస్తూ వారిని వెన్నుతట్టి ప్రోత్సహిస్తున్నారు.వర్మ, ప్రవీణ్‌ల మెరుపు ఇన్నింగ్స్ మంగళవారం జరిగిన ఉత్కంఠభరిత పోరులో కూనవరం రేల టీం మరియు వి.ఆర్.పురం టీంలు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో రేల టీం ఆటగాళ్లు శివతాండవం చేశారు: వర్మ: 51 పరుగులతో రాణించి అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నారు. ప్రవీణ్: ఏకంగా 108 పరుగులతో సెంచరీ సాధించి మైదానాన్ని హోరెత్తించారు. వీరిద్దరి ప్రతిభను గుర్తిస్తూ దాతలు దాసరి ఏసుబాబు, మారపాక శ్రీనులు చెరో 1,116 రూపాయల నగదు పురస్కారాన్ని అందజేశారు. క్రీడల పట్ల మక్కువతో, ఆటగాళ్లను ప్రోత్సహిస్తున్న వీరిని స్థానిక ప్రజాప్రతినిధులు, క్రీడాభిమానులు మరియు గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు. ఈ రకమైన ప్రోత్సాహం వల్ల గ్రామీణ స్థాయి క్రీడాకారులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధిస్తారని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు.

# వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డితో మాజీ స్పీకర్ తమ్మినేని భేటీ

- తనయుడు తమ్మినేని చిరంజీవి నాగ్ తో కలిసి మర్యాదపూర్వకంగా కలిసిన తమ్మినేని
- సీతారాం అన్న బాగున్నావా అంటూ ఆప్యాయంగా పలకరించిన జగన్మోహన్ రెడ్డి
- శ్రీకాకుళం ,ఆమదాలవలస నియోజక వర్గ పరిస్థితులపై విస్తృతస్థాయి చర్చ
- జిల్లాలో ,ప్రతీ నియోజవర్గంలోని రాజకీయ పరిస్థితులను కులంకుశంగా వివరించిన తమ్మినేని
- రాష్ట్రంలో నెలకొన్న విధ్వంసకర పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేసిన సీతారాం
- ఎన్నడూ చూడని భయానక వాతావరణం రాష్ట్రంలో నెలకొంది : తమ్మినేని
- పలు అంశాలపై దిశానిర్దేశం చేసిన మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి
- కూటమి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలి
- గ్రామ స్తాయి నుండి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



**తాడేపల్లి , ప్రజాజ్యోతి న్యూస్ :** వైకాపా పార్టీ అధినేత , రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మాజీ స్పీకర్,వైసీపీ రాజకీయ వ్యవహారల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం, ఆయన తనయుడు యువనేత తమ్మినేని చిరంజీవినాగ్ తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో మంగళవారం నాడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి సీతారాం అన్న బాగున్నావా అంటూ మాజీ స్పీకర్ ను ఆప్యాయంగా పలకరించారు. అనంతరం రాష్ట్ర రాజకీయాలతో పాటు శ్రీకాకుళం జిల్లా,ముఖ్యంగా ఆముదాలవలస నియోజకవర్గంలోని తాజా రాజకీయ పరిస్థితులపై ఇరువురు నేతలు సుదీర్ఘంగా చర్చించారు.జిల్లా లో ప్రతి నియోజకవర్గంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులను తమ్మినేని కూలంకశంగా వివరించారు. ప్రజా సమస్యలు ,ప్రభుత్వ విధానాలపై పార్టీ వైఖరి ,రానున్న రాజకీయ పరిణాలపై తీసుకోవాల్సిన వ్యూహాలపై సమగ్రంగా చర్చించారు. అదేవిదంగా కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి రాష్ట్రంలో నెలకొన్న విధ్వంసకర పరిస్థితులపై తమ్మినేని సీతారాం తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.తన నాలుగున్నర దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఎన్నడూ చూడని భయానక వాతావరణం ప్రస్తుతం రాష్ట్రంలో ఉందన్నారు. ,ప్రభుత్వం కేవలం ప్రతిపక్ష నేతలపై కక్ష సాధింపు చర్యలకు దిగుతూ 'రెడ్ బుక్' రాజ్యాంగాన్ని అమలు చేస్తోందని విమర్శించారు. వైసీపీ హయాంలో వెలుగు వెలిగిన విద్య, వైద్యం, సంక్షేమ వ్యవస్థలను కూటమి సర్కార్ పూర్తిగా నీరుగార్చిందని , అట్టడుగు వర్గాల ప్రజలు నానా అగచాట్లు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.?తిరుమల లడ్డూ వివాదం, మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ వంటి అంశాలపై ప్రభుత్వం కావాలనే రాద్ధాంతం చేస్తోందని, ప్రశ్నించే వారిని తీవ్ర వేధింపులకు గురిచేస్తోందని జగన్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి స్పందిస్తూ..గత వైసీపీ ప్రభుత్వం చేపట్టిన ప్రజాహిత కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూనే,కూటమి సర్కార్ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరంతరం ప్రజాక్షేత్రంలోనే ఎండగట్టాలని తమ్మినేని సీతారాంకు,చిరంజీవి నాగ్ కు దిశానిర్దేశం చేశారు. గ్రామ స్తాయి నుండి బూత్ స్థాయి వరకు పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. కార్యకర్తలలో సమన్వయం పెంచుతూ ప్రజల్లో పార్టీపై మరింత విశ్వాసాన్ని బలపరచాలన్నారు. కూటమి ప్రభుతం ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొన్నదని ,చంద్రబాబు నాయుడు చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి విస్తృత స్థాయిలో తీసుకువెళ్లాలని సూచించారు.

# వంకవారిగూడెం రైతులకు 'రాజముద్ర' పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ

పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు
జనసేనా పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవి కుమార్
ఎంపీటీసీ నాల్లి శ్రీనివాస్ యాదవ్
తహసీల్దార్ వెంకటేశ్వరరావు



**( జీలుగుమిల్లి / ప్రజాజ్యోతి ) :** జీలుగుమిల్లి మండలం వంకవారిగూడెం పంచాయతీ పరిధిలోని అర్హులైన రైతులకు ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మంగళవారం పంపిణీ చేశారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

**రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం :** ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి రైతుకు భూమిపై స్పష్టమైన హక్కు మరియు భద్రత కల్పించాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలను అందజేస్తోందన్నారు. రైతు భూమి కేవలం ఆస్తి మాత్రమే కాకుండా, ఆ కుటుంబానికి భవిష్యత్తు భరోసా అని ఆయన పేర్కొన్నారు.

**పాస్ పుస్తకాల వల్ల కలిగే ప్రయోజనాలు :** సులభతరంగా రుణాలు: ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యల వల్ల రైతులకు బ్యాంక్ రుణాలు, ప్రభుత్వ పథకాలు మరియు సబ్సిడీలు పొందడంలో ఎటువంటి ఇబ్బందులు ఉండవు.

**భూ రికార్డుల పారదర్శకత:** భూ రికార్డుల శుద్ధి మరియు రైతుల హక్కుల పరిరక్షణలో ఈ పాస్ పుస్తకాలు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన వెల్లడించారు.

**అధికారుల సమన్వయం:** రైతుల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమానుగు రవికుమార్, మండల అధ్యక్షులు పసుపులేటి రాము, తోట రవి, తహసీల్దార్ వెంకటేశ్వరరావు, రి-సర్వే డిటి పెద్దిరాజు మరియు కూటమి నాయకులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేశారు.

# అంగన్వాడీలపై నిర్బంధం దారుణం సమస్యలు వెంటనే పరిష్కరించాలి



**బాపట్ల మార్చ్ 03 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్లలో సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) ఆధ్వర్యంలో అంగన్వాడీల అక్రమ అరెస్టులకు నిరసనగా ర్యాలీ నిర్వహించారు. పాత బస్టాండ్ నుంచి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి మానవహారం చేపట్టారు.సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ గంగయ్య, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రేఖ మాట్లాడుతూ, శాంతియుతంగా 30 గంటలుగా ధర్నా చేస్తున్న అంగన్వాడీలను తెల్లవారుజామున అరెస్టు చేసి దూర ప్రాంతాలకు తరలించడం మానవహక్కుల ఉల్లంఘన అని విమర్శించారు. రాష్ట్ర నాయకులు బి. బేబిరాణి, కె. సుబ్బరావమ్మలతో సహా సుమారు వెయ్యిమందిని పల్నాడు, ఏలూరు, నూజివీడు జిల్లాల పరిధిలోని నర్సారావుపేట, సత్తెనపల్లి, చాట్రాయి, బుట్టాయిగూడెం ప్రాంతాలకు తీసుకెళ్లారని పేర్కొన్నారు.ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి వేతనాల పెంపు తదితర డిమాండ్లను పరిష్కరించాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో టి. కృష్ణమోహన్, కే. కొండయ్య, టి. సుభాషిని, తిరుమలరెడ్డి రవికిరణ్, లక్ష్మణ్, ఎన్. కోటేశ్వరావు, భాస్కరరావు, నాగేశ్వరావు, సీతామాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

ప్రజా దర్బార్ కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలంలోని బోరెడ్డి గారిపల్లి లో మంత్రి గారి స్వగృహం నందు జిల్లా నలు మూలల నుండి వచ్చిన అధికారులు ప్రజలతో ప్రజా దర్బా ర్ నిర్వహించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు.. ఈ సందర్భంగా ప్రజల సమస్యలు,అభ్యర్థనలు, వినతులు స్వయంగా విని తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజలకు అందుబాటులో ఉండి,సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం తమ ప్రధాన లక్ష్యమని మంత్రి గారు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు కలిసి తమ సమస్యలను వివరించగా, వాటిని పరిష్కరించేందుకు హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కొంత మంది అధికారులు ప్రజలు దుశ్శాలువ పుష్పగుచ్ఛములతో మంత్రి గారిని సత్కరించినారు.

# ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ సమాఖ్య యూనియన్ రాష్ట్ర అధ్యక్షులుగా గురుగుబెల్లి అప్పలనాయుడు



**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ సమాఖ్య యూనియన్ రాష్ట్ర అధ్యక్షులుగా గురుగుబెల్లి అప్పలనాయుడిని మరియు జిల్లా అధ్యక్షులు గురుగుబెల్లి వరహా నరసింహామూర్తి, ప్రధాన కార్యదర్శి మెట్ట ధనుంజరావు, గౌరవ అధ్యక్షులు గా సనపల శ్రీనివాస రావు, ఉపాధ్యక్షులు గోవిందు మేఘనాదాము, సహాయ కార్య దర్శి, కామాలమురళీ కృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీమీసాల భాస్కరరావు, గౌరవ సలహా దారులు గా అనపాల మోహన రావు, పాత్రుని మురళీ ధరరావు లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థపక అధ్యక్షులుగా డాక్టర్ చల్ల గుండ్ల రామ కృష్ణ చౌదరి నియమితులయ్యారు. ఈ సందర్భంగా గుంటూరు జిల్లా లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము పెన్షనర్ల సంఘము భవనంలో సన్మాన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్ని జిల్లాల నుండి జిల్లాల కు చెందిన జిల్లా కమిటీ ల అధ్యక్షులు , కమిటీ (బాడీ )సభ్యులు భారీ ఎత్తున కార్యక్రమం లో పాల్గొన్నారు.

# చంద్రగ్రహణం వల్ల శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ దేవస్థానం మూత వేయబడినది



**లక్కిరెడ్డిపల్లి, మార్చి 3 ప్రజా జ్యోతి :** లక్కిరెడ్డిపల్లె మండలంలోని శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ దేవస్థానం నందునముచ్యమానోదయ చంద్ర గ్రహణ నిర్ణయమ్ శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఫాల్గుణ శుద్ధ పూర్ణిమ మంగళవారమునకు సరియగు 3-03-26వ తేది పుబ్బా నక్షత్ర యుక్త కేతుగ్రస్త ముచ్యమానోదయ చంద్రగ్రహణమ్. గ్రహణ స్పర్శ కాలము ప 03-23 గ్రహణ మధ్య కాలము సా 05-06 గ్రహణ మోక్ష కాలము సా 06-49సదరు చంద్రగ్రహణం సందర్భంగా ఉదయం 9 గంటల నుండి రాత్రి 7:30 వరకు దేవాలయం తలపులు మూసి ఉంచబడును. ఈ సమయమున స్వామి వారి దర్శనము, సేవలు ఉండవు.రాత్రి 7:30 నిమిషాల తరువాత ఆలయము శుద్ధి,పుణ్యాహవాచనము, స్వామి వారికి విశేష అభిషేకం చేసిన తరువాత భక్తులకు దర్శనము, తీర్థప్రసాద వితరణ జరుపబడునని. ఈ కార్యక్రమంలో గంగమ్మ ఆలయ కార్యనిర్వాహణాధికారి కే, శ్రీనివాసులు తెలియజేశారు.గంగమ్మ ఆలయ చైర్మన్ గురు స్వామి సోడి వెంకటేశ్వర్లుఆదిమూలం చిన్నప్పఆదిమూలం .రెడ్డి శేఖర్ గంగమ్మ దేవత దేవస్థానం అర్చకుడు గొల్లపల్లి.

# అక్రమంగా బాణసంచా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు



**హోళగుంద, మార్చ్ 3, ప్రజా జ్యోతి న్యూస్** – హోళగుంద మండల కేంద్రంలో అక్రమంగా బాణసంచా విక్రయిస్తున్న ఇద్దరిని అరెస్టు చేసినట్లు ఎస్సై దిలీప్ కుమార్ తెలిపారు.ఇరువురి నుండి 28,600/- మరియు 9,600/- రూపాయల విలువైన బాణసంచా స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. అనుమతులు లేకుండా అక్రమంగా బాణసంచా విక్రయిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# రంజాన్ తోఫా పంపిణీ చేసిన 'అనంత వెంకటరామిరెడ్డి'




**(ప్రజా జ్యోతి అనంతపురం జిల్లా ప్రతినిధి మార్చ్ 03) :** రంజాన్ పండుగను పురస్కరించుకుని అనంతపురం పరిధిలోని తపోవనంలో వైసీపీ నాయకులు మసూద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రంజాన్ తోఫాను వైయస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో నగర మేయర్ వసీం సలీమ్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఫయాజ్, వైయస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, సీనియర్ నాయకులు అనంత చంద్రారెడ్డి, వర్ఫ్ బోర్డ్ మాజీ అధ్యక్షుల కాగజ్ ఘర్ రిజ్వాన్, కార్పొరేటర్లు సైపుల్లా బేగ్, ఇషాక్, కో ఆప్షన్ మెంబర్ సెంశుద్దిన్, వైసీపీ నాయకులు తాడిపత్రి ఫయాజ్, జబ్బీర్ ఖాన్, యాసిన్ ఖాన్, ఇనాయత్ ఖాన్, ఇమ్రాన్ ఖాన్, వేముల నదీమ్, మదన్ మోహన్ రెడ్డి, వెన్నం శివారెడ్డి, జానీ, మహబూబ్ బాషా, రామాంజులరెడ్డి, పురుషోత్తం రెడ్డి, నాగార్జున, ఆసిఫ్, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల అక్రమ అరెస్టులకు నిరసనగా నెల్లిపాకలో రాస్తారోకో



**ఎటపాక, మార్చి 03 (ప్రజాజ్యోతి):** వేతనాలు పెంచాలని విజయవాడలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న అంగన్వాడీల అక్రమ అరెస్టులను ఖండిస్తూ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం నెల్లిపాకలో రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఐ.వి మాట్లాడుతూ అధికారంలోకి రాగానే వేతనాలు పెంచుతామని అంగన్వాడీలకు ఇచ్చిన హామీని నెరవేర్చమని అడుగుతుంటే అక్రమ అరెస్టులకు పాల్పడుతూ చంద్రబాబు నాయుడు నిరంకుశ వైఖరి ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు. లైట్లు ఆపి ,టెంట్లు పీకి మహిళలను తెల్లవారుజామున ఈడ్చుకెళ్లి అరెస్టు చేయాల్సిన అవసరం ఎందుకొచ్చిందని, ఎందుకు అంతలా భయపడుతున్నారని ప్రశ్నించారు. మహిళల పట్ల అమానుషంగా ప్రవర్తించిన వారికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. పెరిగిన ధరలకనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. డిమాండ్లు సాధించే వరకు ఉద్యమం కొనసాగుతూనే ఉంటుందని ,అరెస్ట్ లతో ఉద్యమాల్ని ఆపలేరని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ పులుసు బాలకృష్ణ, కో కన్వీనర్ తోట శ్రీను, గిరిజన సంఘ నాయకులు నక్క సూరిబాబు, సవలం రాము, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల కోశాధికారి విజయ్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి రాంప్రసాద్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన చిన్నమండెం మండల నూతన ఎమ్మార్వో రామాంజనేయులు



**చిన్నమండెం మార్చి 03 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలంలోని బోరెడ్డిగారిపల్లి గ్రామంలో గల మంత్రి గారి స్వగృహం నందు చిన్నమండెం మండల నూతన ఎమ్మార్వో రామాంజనేయులు రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి,దుశ్యాలువా పుష్పగుచ్చంతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు మూగి రెడ్డప్ప మరియు మండల ఉపాధ్యక్షుడు శివప్రసాద్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# హైవే నిర్వాహకుల నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి!

## బాసవాగు టోల్ ప్లాజా వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

## ఒకరి మృతి, ముగ్గురికి తీవ్ర గాయాలు

**ఎటపాక, మార్చి 03 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా ఎటపాక మండలం బాసవాగు టోల్ ప్లాజా వద్ద మంగళవారం మధ్యాహ్నం పెను విషాదం చోటుచేసుకుంది. రహదారి నిర్మాణ నిర్వాహకుల బాధ్యతారాహిత్యం కారణంగా జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ముగ్గురు ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. **ఘటన వివరాల్లోకి వెళ్తే..**బాసవాగు గ్రామం సమీపంలో అసంపూర్తిగా ఉన్న టోల్ ప్లాజా వద్ద ఒక ఆటో మరియు మినీ లారీ బలంగా ఢీకొన్నాయి. ఈ ప్రమాద ధాటికి ఆటోలో ప్రయాణిస్తున్న నలుగురిలో గొరిదేవిపేట గ్రామానికి చెందిన పైలా సాయి బాబు (25) అనే వ్యక్తి దుర్మరణం పాలయ్యారు. మిగిలిన ముగ్గురికి తీవ్ర గాయాలు కావడంతో, పరిస్థితి విషమంగా ఉన్నందున వారిని తక్షణమే చికిత్స నిమిత్తం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు.



**నిర్వాహకుల నిర్లక్ష్యమే శాపం:** రహదారి నిర్మాణం చేపడుతున్న కాంట్రాక్టర్లు, నిర్వాహకుల జాప్యం వల్లే ఈ వరుస ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు మండిపడుతున్నారు. టోల్ ప్లాజా పనులు అసంపూర్తిగా ఉన్నప్పటికీ, అక్కడ ఎటువంటి హెచ్చరిక బోర్డులు గానీ, రేడియం సూచికలు గానీ ఏర్పాటు చేయకుండా గాలికి వదిలేశారని ఆరోపిస్తున్నారు. సరైన రక్షణ చర్యలు లేకపోవడంతో వాహన చోదకులు గందరగోళానికి గురై ప్రమాదాల బారిన పడుతున్నారు.

**నిర్వాహకులను కఠినంగా శిక్షించాలి:** ఐ.వి. (సిపిఎం నేత) ఈ ప్రమాదానికి హైవే నిర్వాహకులే పూర్తి బాధ్యత వహించాలని సిపిఎం పోలవరం జిల్లా కమిటీ సభ్యులు ఐ.వి. డిమాండ్ చేశారు. రోడ్డు నిర్మాణంలో జాప్యం చేస్తూ, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వారిపై ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. మృతుడి కుటుంబానికి మరియు గాయపడిన వారికి ప్రభుత్వం తక్షణమే న్యాయం చేయాలని, అసంపూర్తి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రమాద ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# పంచాయతీల ఆర్థిక వనరులు బలోపేతం కావడం అత్యంత అవసరం

## సి కె దిన్నె ఏం పి డి ఓ

**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి శ్రీరామ్ :** ంతకొమ్మ దిన్నె మండలం లోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రభుత్వం నిర్దేశించిన విధంగా టాక్స్ మరియు నాన్-టాక్స్ వసూళ్లు నిర్వహించబడుతున్నవి. గ్రామాభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలుకావాలంటే పంచాయతీల ఆర్థిక వనరులు బలోపేతం కావడం అత్యంత అవసరం.ఈ క్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది గృహ పన్ను, నీటి పన్ను, వ్యాపార లైసెన్స్ ఫీజులు మరియు ఇతర నాన్-టాక్స్ వసూళ్ల కోసం ఇంటింటికి వెళ్లి వసూళ్లు నిర్వహించనున్నారు. కావున ప్రతి గ్రామవాసి తమకు విధించిన పన్నులను సమయానికి చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించవలసిందిగా వినయపూర్వకంగా కోరడమైనది.గ్రామాలలో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, కాలువల శుభ్రత, మౌలిక వసతుల అభివృద్ధి వంటి కార్యక్రమాలు పంచాయతీ ఆదాయంతోనే కొనసాగుతాయని గమనించవలెను. అందువల్ల పన్నులు చెల్లించడం ప్రతి పౌరుని బాధ్యతగా భావించవలెను.అలాగే గ్రామ సర్పంచులు, వార్డు సభ్యులు మరియు ఇతర ప్రజా ప్రతినిధులు పంచాయతీ సిబ్బందికి పూర్తి సహకారం అందించి వసూళ్లు సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవలసిందిగా కోరడమైనది.ప్రజల సహకారంతో చింతకొమ్మదిన్నె మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు ఆర్థికంగా బలోపేతం చెంది అభివృద్ధి పథంలో ముందుకు సాగుతాయని ఆశిస్తున్నాము.

# ఘనంగా నీలకంఠరావుపేట ఉరుసు మహోత్సవాలు





**రామాపురం, మార్చ్ 03 ప్రజా జ్యోతి :** మండలంలో ప్రఖ్యాతిగాంచిన నీలకంఠరావుపేట ఉరుసు మహోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం ప్రాంతంలో స్వామివారికి గంధం సమర్పించారు శ్రీ సద్గురు హజరత్ దర్బార్ అలీ షావలీ హరామతుల్లా బాబా జ్ఞాపకార్థం శేషులు శ్రీ కీర్తిశేషులు దర్గా స్వామివారి శిశువులు సోమవారం రాత్రి గంధం మంగళవారం ఉరుసు. బుధవారం చదివింపులు జరుపుకున్నారు. భక్తులు శ్రీ జలీల్ మస్తాన్వలి ఉర్సు మోస్తవాల్లో హత్య వైభవంగా జరుగుతున్నాయి గ్రంథం మహోత్సవానికి చుట్టుపక్కల గ్రామ ప్రజలు కాకుండా ఇతర మండలాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. రాత్రి జెండా మెరవాణి జరుగుతుంది ఈ రోజు రాత్రి బెంగళూరు చెందిన వారు గొప్ప కావాలి నిర్వహిస్తారు రేపు ఉదయం తహలీల్ మహా ప్రసాదం ఇవ్వబడతారని ఆలయ కమిటీ సభ్యులు సత్యమయ్య. స్వామీజీ శంకరయ్య. స్వామీజీలు తెలిపారు .ఇప్పటికి ఉరుసు ప్రాంగణంలో భక్తులు విశేషణ సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.

# వ్యవసాయ శాఖ అధికారుల మాయాజాలం




**లక్కిరెడ్డిపల్లి మార్చి 03 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలం దప్పే పల్లి గ్రామంలో క్షేత్రస్థాయిలో పరిశీలనకు వెళ్లకుండా సచివాలయంలో కూర్చొని పంట ఈ క్రాప్ బుకింగ్ చేస్తున్న వ్యవసాయ శాఖ సిబ్బంది పంటలు సాగుచేసిన రైతులను, పంటలు సాగు చేయని రైతులను ఒకే గాటి కింద కట్టేస్తున్న వ్యవసాయ శాఖ సిబ్బంది పంటలు సాగు చేసిన రైతుల పేర్లను పంట ఈ క్రాప్ బుకింగ్ లో పంట వెయ్యలేదని రావడంతో లబోదిబోమంటున్న రైతాంగం గ్రామ సచివాలయ వ్యవసాయ సిబ్బంది నిర్లక్ష్యంతో నష్టపోయిన పంటలు వేసిన రైతులు ఇదెక్కడి న్యాయమని అడిగిన రైతులకు పొంతనలేని సమాధానం చెబుతున్న గ్రామ సచివాలయ వ్యవసాయ శాఖ సిబ్బందిప్రతిరోజు 400కు పైగా ఈ క్రాప్ చేయాలి అని తమకు తమ పై అధికారులు ఒత్తిడి చేస్తుండడంతో తాము క్షేత్ర స్థాయికి వెళ్లకుండా సచివాలయంలోనే కూర్చొని ఇలా చేయాల్సి వచ్చిందంటున్న దప్పేపల్లి గ్రామ వ్యవసాయ శాఖ సిబ్బంది.తమ పరిస్థితి ఏంటని ఆవేదన చెందుతున్న అర్హులైన రైతులు,దీనిపై జిల్లా కలెక్టర్ గారు విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన వ్యవసాయ శాఖ సిబ్బంది పై కఠినమైన చర్యలు తీసుకుని నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

# అంగన్వాడీలను అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య

## జాల సుకుమారి




**లక్కిరెడ్డిపల్లి మార్చి 03 ప్రజా జ్యోతి :** అంగన్వాడి నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం చాలా దుర్మార్గమైన చర్య అని లక్కిరెడ్డిపల్లె ప్రాజెక్టు అధ్యక్షురాలు జాల సుకుమారి పేర్కొన్నారు రెండవ తేదీన జిల్లా లనుండి విజయవాడకు ధర్నాకు పిలుపునిచ్చారు విజయవాడలో ధర్నా నిర్వహించిన అంగన్వాడి జిల్లా నాయకులను అరెస్టు చేయడం చాలా బాధాకరమని ఆరెస్టులకు నిరసనగా లక్కిరెడ్డిపల్లి ఐసిడిఎస్ ఆఫీసు వద్ద అంగన్వాడి టీచర్లు ఆయాలు పెద్ద ఎత్తున చేరుకుని శాంతియుతంగా ధర్నా నిర్వహించారు జాల సుకుమారి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అయంలో సమ్మెలు,ధర్నాలు మేము చేస్తున్నపుడు ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ప్రస్తుత మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మేము అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీలకు జీతాలు పెంచుతామని ఇచ్చిన హామీని ని ఇప్పుడు రెండు సంవత్సరాలు పూర్తీ అయినప్పటికీ హామీని నెరవేర్చలేదని ఆమె ఏద్దేవా చేశారు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ఆమె కోరారు ఖాళీగా ఉన్న సూపర్వైజర్ పోస్టులను భర్తీ చేయాలని సూచించారు పెరిగిన ధరలతో కుటుంబాన్ని నెట్టుకు రావడం చాలా కష్టంగా ఉందని వాపోయారు ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని మాకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని తెలిపారు లేనిపక్షంలో మా నిరసనను ఉధృతం చేస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె ప్రాజెక్టు కార్యదర్శులు ఓబులమ్మ, ప్రభావతి, సెక్టర్ నాయకులు శిరీష, నాగమణి, రుక్మిణి గంగమ్మ,ప్రసన్న, శ్రీవాణి, అనిష, శారదా మూడు మండలాల అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

# క్రీడాకారుల్లో ఉత్తేజం.. దాతల ప్రోత్సాహం అద్భుతం!

## హాఫ్ సెంచరీ వీరులకు నగదు బహుమతులు అందజేసిన దాసరి ఏసుబాబు, మారపాక శ్రీను





**కూనవరం, మార్చి 03 (ప్రజాజ్యోతి):**పోలవరం జిల్లా కూనవరం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న 'కూనవరం ప్రీమియర్ లీగ్ (కెపిఎల్) సీజన్-1' ఉత్సాహంగా కొనసాగుతోంది. ఈనెల 19న స్థానిక పోలీస్ స్టేషన్ గ్రౌండ్‌లో ప్రారంభమైన ఈ టోర్నీలో మొత్తం 10 జట్లు తలపడుతున్నాయి. క్రీడాకారుల్లో నూతనోత్సాహాన్ని నింపేందుకు, వారిలోని ప్రతిభను వెలికితీసేందుకు దాతలు ముందుకు రావడం విశేషం.ప్రతిభకు పట్టాభిషేకం..ఏ జట్టు ఆటగాడైనా సరే, హాఫ్ సెంచరీ సాధిస్తే 1,116 రూపాయల నగదు బహుమతి అందజేస్తామని ప్రకటించి క్రీడాకారుల్లో ఆశలు రేకెత్తించారు ప్రముఖ సామాజిక కార్యకర్తలు దాసరి ఏసుబాబు మరియు మారపాక శ్రీను. కేవలం మాటలతో సరిపెట్టకుండా, మైదానంలో పరుగుల వరద పారించిన యువతకు వెనువెంటనే నగదు పురస్కారాలు అందిస్తూ వారిని వెన్నుతట్టి ప్రోత్సహిస్తున్నారు.వర్మ, ప్రవీణ్‌ల మెరుపు ఇన్నింగ్స్ మంగళవారం జరిగిన ఉత్కంఠభరిత పోరులో కూనవరం రేల టీం మరియు వి.ఆర్.పురం టీంలు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో రేల టీం ఆటగాళ్లు శివతాండవం చేశారు: వర్మ: 51 పరుగులతో రాణించి అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నారు. ప్రవీణ్: ఏకంగా 108 పరుగులతో సెంచరీ సాధించి మైదానాన్ని హోరెత్తించారు. వీరిద్దరి ప్రతిభను గుర్తిస్తూ దాతలు దాసరి ఏసుబాబు, మారపాక శ్రీనులు చెరో 1,116 రూపాయల నగదు పురస్కారాన్ని అందజేశారు. క్రీడల పట్ల మక్కువతో, ఆటగాళ్లను ప్రోత్సహిస్తున్న వీరిని స్థానిక ప్రజాప్రతినిధులు, క్రీడాభిమానులు మరియు గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు. ఈ రకమైన ప్రోత్సాహం వల్ల గ్రామీణ స్థాయి క్రీడాకారులు భవిష్యత్తులో మాదక ద్రవ్యాలకు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటారని మరిన్ని విజయాలు సాధిస్తారని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు.

# రొయ్యల హేచరి సంఘం అధ్యక్షులుగా ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల బుచ్చిబాబు



**ముమ్మిడివరం ప్రజాజ్యోతి :** డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రొయ్యల హేచరి అధ్యక్షులగా ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల బుచ్చిబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విజయవాడలో ఒక హోటల్లో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో సభ్యులు ఆయనను ఎన్నుకున్నారు. హెచ్చరిల యాజమాన్యలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారిస్తానని అయన హామీ ఇచ్చారు

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,